# విశాల భారతి

13-12-2025

తెలుగు దినపత్రిక

www.vishalabharati.com
epaper.vishalabharati.com

శనివారం, హైదరాబాద్ సంపుటి:3 సంచిక: 343




## కాంగ్రెస్ పతనం ఖాయం

- పంచాయతీ ఎన్నికల ఫలితాల కేటీఆర్ స్పందించారు
- ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు
- కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటలేకపోయింది
- రేవంత్ పరిపాలనాపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారు
- బీఆర్ఎస్ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి గెలిచారు
- ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారన్నారు

02




## హైదరాబాద్‌కు మెస్సీ ఫీవర్

- ఫుట్‌బాల్ అభిమానులకు ఈరోజు 13న పండగే పండగ
- ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ మ్యాచ్ ఆడబోతున్నారు
- ఈ మ్యాచ్‌కు దీనికి ఉప్పల్ స్టేడియం వేదిక కానుంది
- సుమారు 2 వేల మందితో బందోబస్తును ఏర్పాట్లు
- కానీ నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌ను తెరపైకి తీసుకువచ్చింది
- రాహూల్ గాంధీ, ప్రియాంక గాంధీలు హాజరయ్యే అవకాశం

03



# సర్కారు బడి @ ఫుడ్ పాయిజన్

## హైదరాబాద్ మాదాపూర్ ప్రభుత్వ పాఠశాలలో ఫుడ్ పాయిజన్

### చంద్రనాయక్ తాండ ప్రభుత్వ పాఠశాలలో ఘటన

- 44 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు
- భోజనం చేసిన గంట తర్వాత కడుపు నొప్పితో బాధపడ్డారు
- వీరిలో ఆరుగురు విద్యార్థుల పరిస్థితి విషమంగా ఉంది
- వారిని నానక్ రాం గూడా రెయిన్‌బో హాస్పిటల్‌కు తరలించారు
- రాత్రి తిన్న ఆహారం కలుషితం కావడం వల్లే అని తేల్చారు
- రెండేళ్లలో150గురుకులాల్లో ఫుడ్‌పాయిజన్ కేసులు నమోదు



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

రాష్ట్రంలోని గురుకులాలు, ప్రభుత్వ పాఠశాలలు విద్యార్థుల పాలిట మృత్యు కూపాలుగా మారుతున్నాయి. అరకొర వసతులు, కలుషిత ఆహారం తిని విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్నారు. నిత్యం రాష్ట్రంలో ఎక్కడో ఒకచోట ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటూనే ఉన్నాయి. తాజాగా మాదాపూర్‌లోని చందా నాయక్ తండా ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనం తిన్న 44 మంది విద్యార్థులు అస్వస్థతకు గురయ్యారు. గమనించిన పాఠశాల సిబ్బంది విద్యార్థులను కొండాపూర్ ఏరియా హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. వీరిలో ఆరుగురి పరిస్థితి విషమంగా ఉండటంతో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించారు. కాగా, బాగ్ లింగంపల్లిలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఫుడ్ పాయిజన్‌తో పలువురు విద్యార్థులు తీవ్ర అస్వస్థత గురయ్యారు. పాఠశాల సిబ్బంది వైద్య చికిత్స నిమిత్తం కింగ్ కోఠి హాస్పిటల్‌కు తరలించారు. 16 మంది విద్యార్థులు కింగ్ కోటి హాస్పిటల్‌కు తరలించగా, మరో ఆరు మందిని నిలోఫర్

మిగతా 3లో..

# బ్యాలెన్స్ చేసిన అఖిలేష్!

- యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ హైదరాబాద్ పర్యటించారు
- యాదవ సంఘాల సమావేశంలో పాల్గొనేందుకు వచ్చారు
- సీఎం అయిన రేవంత్ రెడ్డిని ఆతిధ్యానికి పిలిచారు
- సంక్షేమ కార్యక్రమాలను సీఎం రేవంత్ అఖిలేష్‌కు వివరించారు
- ఆ తర్వాత కేటీఆర్ ఇంటికి వెళ్లి ముచ్చటించారు
- శనివారం ఒక ప్రైవేటు మీటింగ్‌లో పాల్గొననున్నారు

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

యూపీ మాజీ సీఎం, సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ హైదరాబాద్ వచ్చారు. యాదవ సంఘాల సమావేశంలో పాల్గొనేందుకు వచ్చారు. వచ్చారు కాబట్టి ఆయన రాజకీయంగా కలసి పని చేసేవారిని కలవాలనుకోవడం సహజమే. ఆయన ఇండియా కూటమిలో కీలక నేత. ఆయన వచ్చారు కాబట్టి కాంగ్రెస్ పార్టీ సీఎం అయిన రేవంత్ రెడ్డిని ఆతిధ్యానికి పిలిచారు. యాదవ సంఘాల సమావేశం తర్వాత అఖిలేష్ రేవంత్ రెడ్డి ఇంటికి వచ్చారు. ఆతిథ్యం స్వీకరించారు. ఆ తర్వాత కేటీఆర్‌తో సమావేశానికి వెళ్లారు. కేటీఆర్ ఇండియా కూటమిలో లేరు. కానీ అఖిలేష్ తో మాత్రం సమావేశానికి ఆసక్తి చూపారు. స్వయంగా పాత పరిచయాలతో ఆయనే అఖిలేష్‌ను ఇంటికి ఆహ్వానించినట్లుగా తెలుస్తోంది. అఖిలేష్ కూడా ముందుగా సీఎం రేవంత్ కు ప్రాధాన్యం ఇచ్చి ఆ తర్వాత కేటీఆర్ ఇంటికి వెళ్లారు. కాసేపు రాజకీయాలు మాట్లాడుకున్న తర్వాత అఖిలేష్ వెళ్లిపోయారు. తనకు అఖిలేష్ యాదవ్ స్ఫూర్తి అని కేటీఆర్ చెప్పారు. అఖిలేష్ యాదవ్ కేటీఆర్‌ను మాత్రమే కలిసి ఉంటే చాలా రకాల చర్చలు జరిగి ఉండేవి. అవి బీఆర్ఎస్ పార్టీకే ఎక్కువ ఇబ్బందికరంగా ఉంటాయి. ఇండి కూటమి నేతలతో సన్నిహితంగా ఉండటం అంటే.. శ్రేణుల్లో గందరగోళం సృష్టిస్తుంది. రేవంత్‌తోనూ సమావేశం కావడం వల్ల కర్టసీ మీటింగులని సర్దుకుపోయే అవకాశాలు ఉన్నాయి. తెలంగాణలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి,



సంక్షేమ కార్యక్రమాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా అఖిలేష్ యాదవ్‌కు వివరించారు. ప్రభుత్వం చేపడుతున్న కీలక విధానాలు, వాటి లక్ష్యాల గురించి సీఎం అఖిలేష్‌కి తెలియజేశారు. ఈ ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్, కాంగ్రెస్ సీనియర్ నేత రోహిన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మొదటి నాలుగు వారాల పాలన, పాలసీలు ఈ భేటీలో చర్చకు వచ్చినట్లు రాజకీయ వర్గాలు వెల్లడించాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీకి ముందు అఖిలేష్ యాదవ్ నగరంలో జరిగిన సదర్ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్రం నలుమూలల

మిగతా 2లో..

# ఇకపై సినిమా టికెట్ రేట్లు పెంచం

- అఖండ 2 విడుదల తర్వాత అనేక వివాదాలు
- టాలీవుడ్ పెద్దలంతా రంగంలోకి విడుదల చేశారు
- తెలంగాణలో ఈ సినిమా టికెట్ రేట్ల పెంపుపై విమర్శలు
- దీనిపై మంత్రి కోమటిరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు
- ఇక పై టికెట్ ధరల పెంపు ఉండదని తేల్చిచెప్పేశారు
- ధరలను పెంచమని నిర్మాతలు, దర్శకులు రావొద్దు
- మరి సీఎం హామీ సంగతేమిటో చూడాల్సి ఉంది

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

బోయపాటి శ్రీను దర్శకత్వంలో గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ నటించిన చిత్రం అఖండ 2. ఈ సినిమా విడుదలకు ముందు విడుదల తర్వాత అనేక వివాదాలు చోటు చేసుకున్నాయి. ఎరోస్ ఇంటర్నేషనల్ సంస్థ తమకు రావాల్సిన బకాయిలు చెల్లించలేదంటూ 14 రీల్స్ ప్లస్ సంస్థపై మద్రాస్ హైకోర్టును ఆశ్రయించడంతో అఖండ 2 సినిమా విడుదల ఆగిపోయింది. టాలీవుడ్ పెద్దలంతా రంగంలోకి దిగి సమస్యను పరిష్కరించడంతో డిసెంబర్ 5న విడుదల కావాల్సిన సినిమా వారం రోజులు ఆలస్యంగా డిసెంబర్ 12న విడుదలైంది. అయినప్పటికీ ఈ చిత్రాన్ని

మిగతా 2లో..



# ప్రాజెక్టులపై సమరం

- పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఏపీపై సుప్రీంలో అభ్యంతరాలు దాఖలు చేయాలని నిర్ణయించింది
- ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో సన్నాహక సమావేశం
- బనకచర్లపై వెనక్కి తగ్గిన ఏపీ ప్రభుత్వం వెనక్కి తగ్గింది
- కానీ నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌ను తెరపైకి తీసుకువచ్చింది
- రెండు తెలుగు రాష్ట్రాల మధ్య పెద్ద వివాదమే చేలరేగింది



03

# జనాభా లెక్కలకు గ్రీన్ సిగ్నల్

- 2027 జనాభా లెక్కల నిర్వహణకు కేంద్ర కేబినెట్ ఆమోదం
- రూ.11,718 కోట్ల బడ్జెట్‌తో రెండు దశల్లో చేపట్టనున్న ప్రక్రియ
- దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో గణన
- జనాభా గణనతో పాటు కులాల వారీగా వివరాల సేకరణకు నిర్ణయం
- ప్రజలు స్వయంగా వివరాలు నమోదు చేసుకునే అవకాశం

**విశాలభారతి, నేషనల్:**

దేశవ్యాప్తంగా నిర్వహించే అతిపెద్ద పరిపాలనాపరమైన ప్రక్రియ, జనాభా లెక్కలు 2027కు కేంద్ర ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన శుక్రవారం జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకున్నారు. దేశ చరిత్రలోనే తొలిసారిగా పూర్తి డిజిటల్ పద్ధతిలో చేపట్టనున్న ఈ బృహత్ కార్యక్రమానికి రూ.11,718.24 కోట్ల బడ్జెట్‌ను కేటాయిస్తూ ఆమోదముద్ర వేశారు. ఈ జనగణనలో జనాభాతో పాటు కులాల వారీగా వివరాలను కూడా సేకరించనుండటం అత్యంత ప్రాధాన్యతను సంతరించుకుంది.

ఈ భారీ ప్రక్రియను రెండు దశల్లో పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. మొదటి దశలో భాగంగా 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్య కాలంలో 'ఇళ్ల జాబితా, గృహ గణన' చేపడతారు. ఇక రెండో దశలో అసలైన 'జనాభా లెక్కింపు' కార్యక్రమాన్ని 2027 ఫిబ్రవరిలో నిర్వహిస్తారు. అయితే, లడఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్‌లోని మంచుతో కప్పబడిన ప్రాంతాల్లో మాత్రం జనాభా లెక్కింపును 2026 సెప్టెంబర్‌లోనే పూర్తి చేస్తారు. దేశవ్యాప్తంగా జరిగే ఈ కార్యక్రమంలో సుమారు 30 లక్షల మంది ఫీల్డ్ సిబ్బంది పాల్గొననున్నారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశంలో ఇది 8వ జనాభా గణన కాగా, మొత్తంగా 16వది.




ఈసారి దీనిని పూర్తిస్థాయిలో సాంకేతికతను జోడించి డిజిటల్ రూపంలో నిర్వహిస్తున్నారు. డేటా సేకరణ కోసం ప్రత్యేకంగా మొబైల్ అప్లికేషన్‌ను (ఆండ్రాయిడ్, ఐఓఎస్ వెర్షన్లలో) వినియోగిస్తారు. మొత్తం ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు 'సెన్సస్ మేనేజ్‌మెంట్ & మానిటరింగ్ సిస్టమ్' పేరుతో ఒక ప్రత్యేక పోర్టల్‌ను అభివృద్ధి చేశారు. దీని ద్వారా క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనిని రియల్ టైంలో సమీక్షించే వీలుంటుంది. ఈసారి ప్రజలకు 'సెల్ఫ్‌ఎన్యూమరేషన్' పేరుతో స్వయంగా తమ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసుకునే అవకాశాన్ని కూడా కల్పిస్తున్నారు. దీంతో పాటు, అత్యంత ముఖ్యమైన అంశం కులగణన. రాజకీయ వ్యవహారాల కేబినెట్ కమిటీ 2025 ఏప్రిల్ 30న తీసుకున్న నిర్ణయం మేరకు, ఈ జనాభా గణనలో కులాల వారీగా

మిగతా 2లో..



# వణికిపోతున్న తెలంగాణ

- తెలంగాణ రాష్ట్రాన్ని చలి గజగజ వణికిస్తోంది
- గత మూడు రోజుల నుంచి సింగిల్ డిజిట్‌లో ఉష్ణోగ్రతలు
- హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాల్లో మరింత తీవ్రం
- వాతావరణ కేంద్రం తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది
- ఉదయం, రాత్రి వేళల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు
- మధ్య, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత అధికం
- భాగ్యనగరంలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 9 డిగ్రీలకు చేరుకుంది

02



# నేనూ సీఎం అవుతా..!

- కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు
- సొంత కుటుంబ సభ్యులపై తీవ్ర ఆరోపణలు
- నాపై రాజకీయ కుట్రలు మొదలయ్యాయి
- నా భర్త అనిల్ లక్ష్యంగా నిరాధారమైన ఆరోపణలు
- పదేళ్ళ కేసీఆర్ పాలన లబ్ధి పొందలేదని స్పష్టం
- ఉద్యమ సమయంలో డబ్బులు దండుకున్నారు
- కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య రహస్య ఒప్పందం

02

# ఇకపై సినిమా టికెట్ రేట్లు పెంచం

**( మొదటిపేజీ తరువాయి )**

సమస్యలు చుట్టుముడుతూనే ఉన్నాయి. అఖండ 2 చిత్రానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు టికెట్ ధరలు పెంచడంతో పాటు ప్రీమియర్స్ షోకు అవకాశం కల్పించాయి. అఖండ 2 నిలిచిపోయి తిరిగి డిసెంబర్ 12వ తేదీ రిలీజ్ అయినప్పటికీ మళ్లీ కొత్త జీవో జారీ చేశాయి. ఏపీలో అఖండ 2 రేట్ల పెంపుపై పెద్దగా అభ్యంతరాలు వ్యక్తం కాలేదు. అయితే తెలంగాణలో మాత్రం అఖండ 2 టికెట్ రేట్ల పెంపు, ముందస్తు ప్రీమియర్ షోలపై గురువారం హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. దీనిని విచారించిన ఉన్నత న్యాయస్థానం ప్రీమియర్ షోలను రద్దు చేయడంతో పాటు టికెట్ ధరలను పెంచకూడదంటూ తెలంగాణ సర్కార్ జారీ చేసిన జీవోను సస్పెండ్ చేసింది. అయితే దీనిపై చిత్ర నిర్మాణ సంస్థ డివిజన్ బెంచ్‌లో అప్పీల్ చేసింది. దీనిని విచారించిన న్యాయస్థానం సింగిల్ బెంచ్ తీర్పుపై డివిజన్ బెంచ్ స్టే విధించింది. ఈ నెల 14 వరకు స్టే అమల్లో ఉంటుందని.. తదుపరి విచారణ ఈ నెల 15 వరకు వాయిదా వేసింది. ఇదే సమయంలో తెలంగాణ ప్రభుత్వంపైనా విమర్శలు వస్తున్నాయి. గతంలో పుష్ప 2 తొక్కిసలాట సమయంలో తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నంత వరకు ప్రీమియర్స్ షోలకు, టికెట్ ధరల పెంపుకు అనుమతించబోమని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన ప్రకటన చేశారు.

అయితే ఇటీవల విడుదలైన కొన్ని పెద్ద సినిమాలకు టికెట్ ధరలు పెంచడం, ప్రీమియర్స్‌కు



అనుమతించడంతో రేవంత్ సర్కార్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. తాజాగా అఖండ 2తో మరోసారి ప్రభుత్వంపై కొందరు విమర్శలు చేయడంతో తెలంగాణ సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇకపై తెలంగాణలో సినిమా టికెట్ ధరల పెంపు ఉండదని కరాఖండీగా తేల్చిచెప్పేశారు.

ఇకపై తమ సినిమా టికెట్ ధరలను పెంచమని నిర్మాతలు, దర్శకులు ప్రభుత్వం వద్దకు రావొద్దు. అసలు హీరోలకు వందల కోట్ల రెమ్యునరేషన్ ఎవరు ఇవ్వమన్నారు? కుటుంబంతో కలిసి సినిమాకు వెళ్లాలంటే తక్కువ ధరలే అందుబాటులో ఉండాలి. మాది ఇందిరమ్మ ప్రభుత్వం.. పేదల కోసమే నిర్ణయాలు ఉంటాయి. టికెట్ ధరలు పెంచొద్దని గతంలోనే నిర్ణయించుకున్నాం.. ఈసారి పొరపాటు జరిగింది, భవిష్యత్‌లో తెలంగాణలో సినిమా టికెట్ ధరలు పెంచేది లేదని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రస్తుతం ఆయన వ్యాఖ్యలు టాలీవుడ్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారాయి. మరి దీనిపై తెలుగు చలనచిత్ర పరిశ్రమ ఎలా స్పందిస్తుందో చూడాలి.

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా సినిమా కార్మికులతో సమావేశమైన సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీకి విరుద్ధంగా మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు ఉండటం చర్చనీయాంశమైంది. పెంచిన సినిమా టికెట్ ధరలో 20శాతం మూవీ వెల్ఫర్ అసోసియేషన్ కు అందించేలా చూస్తామని సీఎం రేవంత్ రెడ్డి సినీ కార్మికులకు హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు 600 టికెట్ ధరపై 20శాతం కింద రూ.120 మూవీ వెల్ఫర్ అసోసియేషన్ కు ఇవ్వాల్సి ఉంటుంది. అఖండ 2 సినిమా టికెట్ల ధర పెంపుకు అనుమతిస్తు జారీ చేసిన ఉత్తర్వులలో సైతం పెంచిన టికెట్ ధరపై 20శాతం కార్మికుల సంక్షేమం కోసం మూవీ వెల్ఫర్ అసోసియేషన్ అందించాల్సి ఉంటుందని కూడా ప్రభుత్వం ఉత్తర్వులో పేర్కొంది. అయితే సినిమాటోగ్రఫీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇకమీదట టికెట్ల ధరలు పెంచబోమంటూ చెప్పిన నేపథ్యంలో..సీఎం రేవంత్ రెడ్డి కార్మికులకు ఇచ్చిన హామీ సంగతేమిటన్న ప్రశ్న ఉత్పన్నమవుతుంది. మంత్రి, సీఎంల పరస్పర విరుద్ధ వైఖరులు ఇప్పుడు హాట్ టాపిక్ గా మారాయి. ఇంకోవైపు సినీ కార్మికులకు సీఎం ఇచ్చిన హామీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికతోనే ముగిసిపోయిందా? అంటూ ప్రతిపక్ష సోషల్ మీడియా సైటర్లు విసురుతుంది.

# జనాభా లెక్కలకు గ్రీన్ సిగ్నల్

**( మొదటిపేజీ తరువాయి )**

వివరాలను కూడా ఎలక్ట్రానిక్ పద్ధతిలో సేకరిస్తారు. రెండో దశలో జనాభా లెక్కింపుతో పాటే ఈ ప్రక్రియ జరగనుంది. ఎప్పటిలాగే, ప్రభుత్వ ఉపాధ్యాయులు, రాష్ట్ర ప్రభుత్వాలు నియమించిన ఇతర సిబ్బంది ఎన్యూమరేటర్లుగా వ్యవహరిస్తారు. తమ సాధారణ విధులతో పాటు అదనంగా ఈ పని చేస్తున్నందున వారికి ప్రత్యేక గౌరవ వేతనం చెల్లిస్తారు. ఈ డిజిటల్ ప్రక్రియ వల్ల డేటా నాణ్యత పెరగడమే కాకుండా, ఫలితాలు అత్యంత వేగంగా అందుబాటులోకి వస్తాయి. 'సెన్సస్ యాజ్ ఎ సర్వీస్' విధానంలో ప్రభుత్వ మంత్రిత్వ శాఖలకు అవసరమైన డేటాను సులభంగా, వేగంగా, యంత్రాలు చదవగలిగే ఫార్మాట్‌లో అందిస్తారు. ఇది విధాన రూపకల్పనకు ఎంతగానో ఉపయోగపడుతుంది.

ఈ బృహత్ కార్యక్రమం ద్వారా గణనీయమైన ఉపాధి అవకాశాలు కూడా లభించనున్నాయి. వివిధ సాంకేతిక పనుల కోసం స్థానిక స్థాయిలో సుమారు 18,600 మందిని 550 రోజుల పాటు నియమించుకోనున్నారు. దీని ద్వారా దాదాపు 1.02 కోట్ల పనిదినాల ఉపాధి లభిస్తుందని అంచనా. ఈ డిజిటల్ ప్రక్రియలో పాల్గొనడం వల్ల సిబ్బందికి సాంకేతిక నైపుణ్యాలు కూడా పెరుగుతాయి. గ్రామ, వార్డు స్థాయి వరకు సూక్ష్మ స్థాయిలో డేటాను అందుబాటులో ఉంచడం ఈ సెన్సస్ ముఖ్య ఉద్దేశం. 2027 జనాభా లెక్కలు... దేశంలోని మొత్తం జనాభాను కవర్ చేస్తుంది. ఈ ప్రక్రియలో భాగంగా నియమించబడిన సిబ్బంది ప్రతి ఇంటిని సందర్శించనున్నారు. గృహాల జాబితా, గృహ గణన, జనాభా గణన కోసం రూపొందించి ప్రత్యేక ప్రశ్నాపత్రంలోని అంశాలకు సమాధానాలను సేకరించడం చేపట్టనున్నారు. మొత్తం జనగణన ప్రక్రియను రియల్ టైమ్ ప్రాతిపదికన నిర్వహించడానికి, పర్యవేక్షించడానికి సెన్సస్ మేనేజ్‌మెంట్ అండ్ మానిటరింగ్ సిస్టమ్ (సీఎంఎంఎస్) పోర్టల్ అనే ప్రత్యేక పోర్టల్‌ను డెవలప్ చేశారు.




రెండు దశలలో జనాభా లెక్కలు తొలి దశలో భాగంగా 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు గృహాల జాబితా, గృహ గణన చేపట్టనున్నారు. రెండో దశలో 2027 ఫిబ్రవరిలో జనాభా గణన నిర్వహించనున్నారు. అయితే లద్దాఖ్, జమ్మూ కశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతాలతో పాటు, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో మంచుతో కప్పబడిన రిమోట్ ప్రాంతాలకు 2026 సెప్టెంబర్‌లోనే జనగణన చేపట్టనున్నారు.

# నేనూ సీఎం అవుతా..!

- **కల్వకుంట్ల కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు**
- **సొంత కుటుంబ సభ్యులపై తీవ్ర ఆరోపణలు**
- **నాపై రాజకీయ కుట్రలు మొదలయ్యాయి**
- **నా భర్త అనిల్ లక్ష్యంగా నిరాధారమైన ఆరోపణలు**
- **పదేళ్ళ కేసీఆర్ పాలన లబ్ధి పొందలేదని స్పష్టం**
- **ఉద్యమ సమయంలో డబ్బులు దండుకున్నారు**
- **కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య రహస్య ఒప్పందం**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. ఇన్నాళ్లు బీఆర్ఎస్ పార్టీలో కీలక నేతగా ఉన్న కల్వకుంట్ల కవిత, సొంత పార్టీ నేతలపై, తన కుటుంబ సభ్యుల పాలనపైనే ప్రత్యక్షంగా సంచలన ఆరోపణలు చేయడం రాష్ట్ర రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. తాను జాగృతి జనం బాట ప్రారంభించగానే తనపై రాజకీయ కుట్రలు మొదలయ్యాయని, తన భర్త అనిల్ కుమార్‌ను లక్ష్యంగా చేసుకుని నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారని కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ప్రెస్ మీట్ పెట్టిన ఆమె, పలు సంచలన అంశాలపై మాట్లాడారు. పదేళ్ళ కేసీఆర్ పాలనలో తానుగానీ, తన భర్తగానీ ఏనాడూ లబ్ధి పొందలేదని కవిత స్పష్టం చేశారు. "గత పదేళ్లలో మేము ఏ ఒక్క మంత్రి దగ్గరికి గానీ, కేసీఆర్, కేటీఆర్ దగ్గరికి గానీ వెళ్లి మాకు ఫేవర్ చేయమని అడగలేదు," అని ఆమె తెగేసి చెప్పారు. ఉద్యమ సమయంలో కొందరు బెదిరించి డబ్బులు దండుకున్నారని పరోక్ష విమర్శలు చేసిన ఆమె, తాను మాత్రం బతుకమ్మ పండుగ నిర్వహణ కోసం సొంత నగలు కుదువపెట్టాల్సి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇది బీఆర్ఎస్ అధినాయకత్వంపై ఆమెకున్న అసంతృప్తిని, తనను దూరం పెట్టారన్న భావనను బహిర్గతం చేస్తోంది.

తన భర్త అనిల్ కుమార్‌కు ఏవీ రెడ్డితో వ్యాపార సంబంధాలు అంటగట్టడంపై కవిత మండిపడ్డారు. ముఖ్యంగా భూముల వ్యవహారంలో సంచలన విషయాలను బయటపెట్టారు. 2019 నుంచి తన భర్తకు సదరు భూమితో సంబంధం లేదని, కానీ అదే భూమిని ఇండస్ట్రియల్ జోన్ నుంచి రెసిడెన్షియల్ జోన్‌గా మారుస్తూ 2022లో, ఎన్నికల ముందు 2023లో బీఆర్ఎస్ ప్రభుత్వం అనుమతులు ఇచ్చిందని ఆమె పేర్కొన్నారు. ఈ జీవోల మీద సాక్షాత్తు కేటీఆర్ సంతకం పెట్టారని గుర్తు చేయడం ద్వారా, ఆ అక్రమాల్లో తన పాత్ర లేదని, బాధ్యత అంతా నాటి ప్రభుత్వ పెద్దలదేనని ఆమె స్పష్టం చేశారు.

తనపై, తన భర్తపై ఆరోపణలు చేసిన ఏలేటి మహేశ్వర్ రెడ్డి, మాధవరం కృష్ణారావులకు కవిత లీగల్ నోటీసులు పంపుతున్నట్లు ప్రకటించారు. వాస్తవాలు తెలుసుకోకుండా వార్తలు రాసిన 'టీ న్యూస్' కి కూడా నోటీసులు ఇస్తాననడం గమనార్హం. మాధవరం కృష్ణారావు, కేటీఆర్ సన్నిహితుడు పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డిల దందాలపై తన దగ్గర సమాచారం ఉందని, వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన తప్పులు ఇప్పుడు తన దృష్టికి వస్తున్నాయని చెప్పడం ద్వారా, తాను అవినీతికి వ్యతిరేకమనే సంకేతాన్ని ఇచ్చే ప్రయత్నం చేశారు.

రాష్ట్రంలో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య రహస్య అవగాహన ఉందన్న అనుమానాలను కవిత లేవనెత్తారు. "బీఆర్ఎస్ కిటికీలు తెరిస్తే, కాంగ్రెస్ తలుపులు తెరిచింది" అంటూ ఆమె చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమయ్యాయి. రేవంత్ రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు చేసిన అవినీతి ఆరోపణలపై ఇప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని, కేటీఆర్ మిత్రుల ఫామ్ హౌస్ కేసులను ఎందుకు పక్కనపెట్టారని ఆమె నిలదీశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, హరీష్ రావుపై తాను ఆరోపణలు చేస్తే, వారు నేరుగా సమాధానం చెప్పకుండా బీజేపీ నేతలతో మాట్లాడిస్తున్నారని, ఇది వారి మధ్య ఉన్న చీకటి ఒప్పందానికి నిదర్శనమని ఆమె ఆరోపించారు.

ప్రెస్ మీట్‌లో అత్యంత కీలకమైన అంశం కవిత తన రాజకీయ ఆశలను బహిర్గతం చేయడం. "నాక్కూడా టైం వస్తుంది. నేను ఏదో ఒక రోజు ముఖ్యమంత్రి అవుతాను. అప్పుడు తప్పకుండా 2014 నుంచి జరిగిన అన్ని విషయాలపై విచారణ చేయిస్తాను," అని ఆమె శపథం చేశారు. తనను పార్టీ నుంచి పంపించినా వారి కసి తీరలేదా అని ప్రశ్నిస్తూనే, తనపై ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. "నేను మంచి దాన్ని కాదు.. లైన్ దాటలేదు.. దాడి చేస్తే కాళ్లు విరగ్గొడతా" అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. మొత్తానికి కవిత ప్రెస్ మీట్ తెలంగాణ రాజకీయాల్లో కొత్త చర్చకు తెరలేపింది. ఆమె మాటలను బట్టి చూస్తే, ఆమె ఇకపై బీఆర్ఎస్ లైన్‌లో నడిచే అవకాశం లేదని, తనకంటూ సొంత రాజకీయ అస్తిత్వాన్ని ఏర్పాటు చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నట్లు కనిపిస్తోంది. సొంత సోదరుడు కేటీఆర్, బావ హరీష్ రావులను లక్ష్యంగా చేసుకోవడం, కేసీఆర్ పాలనలోని లొసుగులను బయటపెడతానని హెచ్చరించడం ద్వారా కవిత రాబోయే రోజుల్లో 'రెబల్' స్టార్‌గా మారబోతున్నారని స్పష్టమవుతోంది.

# బ్యాలెన్స్ చేసిన అఖిలేష్!



**( మొదటిపేజీ తరువాయి )**

నుంచి వచ్చిన యాదవ సామాజిక వర్గ ప్రజాప్రతినిధులు, నేతలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా అఖిలేష్ యాదవ్ చేసిన వ్యాఖ్యలు రాజకీయ ప్రాధాన్యతను సంతరించుకున్నాయి. యాదవ సామాజిక వర్గ ప్రజాప్రతినిధులు, నేతలు వేర్వేరు పార్టీల్లో ఉన్నప్పటికీ, అందరూ ఒక్కటే అనే భావనతో కలిసి పనిచేయాలని వారికి సూచించారు. యాదవ బంధం రాజకీయాలకు అతీతమైనది అని, ఈ సామాజిక బంధం దృఢంగా ఉండాలని ఆయన ఉద్ఘాటించారు. రాజకీయాలకు మించి సామాజిక ఐక్యత ముఖ్యమని, సామాజిక బలం ద్వారానే రాజకీయంగానూ ప్రగతి సాధించవచ్చనే సందేశాన్ని ఆయన ఇచ్చారు. ఈ సమ్మేళనం అఖిలేష్ యాదవ్ హైదరాబాద్ పర్యటనలో ఒక ముఖ్య ఘట్టంగా నిలిచింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో భేటీ, సదర్ సమ్మేళనం అనంతరం అఖిలేష్ యాదవ్ రాత్రి హోటల్ తాజ్ కృష్ణలో బస చేయనున్నారు. శనివారం ఆయన నగరంలో ఒక ప్రైవేటు మీటింగ్‌లో పాల్గొననున్నారు. ఈ సమావేశం కేవలం వ్యక్తిగత లేదా అనధికారిక అంశాలకు సంబంధించినదిగా తెలుస్తోంది. ఈ పర్యటనను విజయవంతం చేసేందుకు నగరంలోని యాదవ సంఘాలు విస్తృత ఏర్పాట్లు చేశాయి. అఖిలేష్ యాదవ్ పర్యటన నేపథ్యంలో యాదవ సంఘాల నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. రేపు సాయంత్రం నాలుగు గంటలకు అఖిలేష్ యాదవ్ తిరిగి ఉత్తరప్రదేశ్‌కు బయలుదేరి వెళ్తారు. తెలంగాణ ముఖ్యమంత్రి, యూపీ మాజీ ముఖ్యమంత్రి మధ్య జరిగిన ఈ భేటీ రాబోయే రోజుల్లో జాతీయ రాజకీయాలపై ప్రభావం చూపే అవకాశం ఉందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

యూపీ మాజీ సీఎం, సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ హైదరాబాద్ వచ్చారు. యాదవ సంఘాల సమావేశంలో పాల్గొనేందుకు వచ్చారు. వచ్చారు కాబట్టి ఆయన రాజకీయంగా కలసి పని చేసేవారిని కలవాలనుకోవడం సహజమే. ఆయన ఇండియా కూటమిలో కీలక నేత. ఆయన వచ్చారు కాబట్టి కాంగ్రెస్ పార్టీ సీఎం అయిన రేవంత్ రెడ్డిని ఆతిధ్యానికి పిలిచారు. యాదవ సంఘాల సమావేశం తర్వాత అఖిలేష్ రేవంత్ రెడ్డి ఇంటికి వచ్చారు. ఆతిథ్యం స్వీకరించారు. ఆ తర్వాత కేటీఆర్ తో సమావేశానికి వెళ్లారు. కేటీఆర్ ఇండియా కూటమిలో లేరు. కానీ అఖిలేష్ తో మాత్రం సమావేశానికి ఆసక్తి చూపారు. స్వయంగా పాత పరిచయాలతో ఆయనే అఖిలేష్‌ను ఇంటికి ఆహ్వానించినట్లుగా తెలుస్తోంది. అఖిలేష్ కూడా ముందుగా సీఎం రేవంత్ కు ప్రాధాన్యం ఇచ్చి ఆ తర్వాత కేటీఆర్ ఇంటికి వెళ్లారు. కాసేపు రాజకీయాలు మాట్లాడుకున్న తర్వాత అఖిలేష్ వెళ్లిపోయారు. తనకు అఖిలేష్ యాదవ్ స్ఫూర్తి అని కేటీఆర్ చెప్పారు. అఖిలేష్ యాదవ్ కేటీఆర్ ను మాత్రమే కలిసి ఉంటే చాలా రకాల చర్చలు జరిగి ఉండేవి. అవి బీఆర్ఎస్ పార్టీకే ఎక్కువ ఇబ్బందికరంగా ఉంటాయి. ఇండీ కూటమి నేతలతో సన్నిహితంగా ఉండటం అంటే.. శ్రేణుల్లో గందరగోళం సృష్టిస్తుంది. రేవంత్ తోనూ సమావేశం కావడం వల్ల కర్టసీ మీటింగులని సర్దుకుపోయే అవకాశాలు ఉన్నాయి..

# కాంగ్రెస్ పతనం ఖాయం

- **పంచాయతీ ఎన్నికల ఫలితాల కేటీఆర్ స్పందించారు**
- **ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు**
- **కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటలేకపోయింది**
- **రేవంత్ పరిపాలనాపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారు**
- **బీఆర్ఎస్ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి గెలిచారు**
- **ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారన్నారు**
- **గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం**



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణలో తొలి విడత పంచాయతీ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ శుక్రవారం తన ఎక్స్ ఖాతా వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన చోట కనీసం 44 శాతం సీట్లను కాంగ్రెస్ పార్టీ దాటకపోవడం.. ప్రభుత్వంపై పెరిగిన ప్రజావ్యతిరేకతకు నిలువెత్తు నిదర్శమన్నారు. పంచాయతీ ఎన్నికలు అధికార పార్టీకి కొంత అనుకూలంగా ఉంటాయని తొలుత ప్రచారం జరిగిందని తెలిపారు. కానీ రేవంత్ పరిపాలనా వైఫల్యంపై ప్రజలు పూర్తిగా విసిగిపోయారని ఈ ఎన్నికల ఫలితాల ద్వారా రుజువైందని స్పష్టం చేశారు. తొలి విడత పంచాయతీ పోరులో అధికార కాంగ్రెస్ పార్టీ ఎన్ని దౌర్జన్యాలు చేసినా.. బీఆర్ఎస్ పార్టీ మద్దతుదారులు హోరాహోరీగా పోరాడి.. సర్పంచులు, వార్డు మెంబర్లుగా గెలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ హత్యా రాజకీయాలకు పాల్పడినా మొక్కవోని ధైర్యంతో అధికార పార్టీ అరాచక పర్వాన్ని ఎదుర్కొన్నారంటూ వారిని ప్రశంసించారు. ఈ సందర్భంగా గులాబీ సైనికులందరికీ ఆయన ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. పంచాయతీ ఎన్నికల కోసం సాక్షాత్తూ ముఖ్యమంత్రే జిల్లాల్లో పర్యటించి ప్రచారం చేశారని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. తెలంగాణలో బీజేపీకి స్థానం లేదని తొలిదశ పంచాయతీ ఫలితాల ద్వారా స్పష్టమైందన్నారు.

రానున్న మూడేళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా.. పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని గ్రామస్తులు ఒక నిర్ధారణకు వచ్చేశారని చెప్పారు. అందువల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని వివరించారు. సగం స్థానాలు కూడా కాంగ్రెస్ గెలవకపోవడం.. పలు ప్రాంతాల్లో 10, 20 ఓట్ల తేడాతోనే బయటపడటం చూస్తే కాంగ్రెస్‌కు కౌంట్ డౌన్ పల్లెల నుంచే ప్రారంభమైందని స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

రెండేళ్లు గడిచినా ఆరు గ్యారెంటీల పేరిట.. పెన్షన్ల పెంపు, మహాలక్ష్మి, తులం బంగారం హామీ పేరిట చేసిన నయవంచనను గ్రామీణ ప్రాంత ప్రజలు ఇంకా మరిచిపోలేదని తెలిపారు. ఈ విషయాన్ని పంచాయతీ ఎన్నికల ఫలితాలు తేల్చి చెప్పాయన్నారు. యూరియా బస్తాల కోసం నెలల తరబడి పడిన అగచాట్లు, బోనస్ పేరిట చేసిన బోగస్ హామీ, చివరికి పండించిన పంటను అమ్ముకో లేక పద్ద కష్టాలను అన్నదాతలు గుర్తు పెట్టుకున్నారని ఈ ఫలితాలు రుజువు చేశాయన్నారు.

పదేళ్లపాటు ప్రగతిపథంలో సాగిన పల్లెల్లో.. గత రెండేళ్లుగా పాలన పడకేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. గాడి తప్పిన పారిశుధ్యం, చివరికి ట్రాక్టర్లలో డిజిల్ పోయలేని దుస్థితి పల్లె ప్రజలను ఆలోచింప జేసినట్టు ఈ ఫలితాలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఇది ఆరంభం మాత్రమే అని స్పష్టం చేశారు. పంచాయతీ ఎన్నికలతో మొదలైన కాంగ్రెస్ పతనం రానున్న రోజుల్లో పాతాళానికి పడిపోవడం ఖాయమని జోస్యం చెప్పారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకూ వచ్చే ప్రతి ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం తథ్యమని కేటీఆర్ విశ్వాసం వ్యక్తం చేశారు.

తెలంగాణ రాష్ట్రంలో ఇక ప్రత్యామ్నాయం కేవలం బీఆర్ఎస్ మాత్రమేనని, బీజేపీకి తెలంగాణలో స్థానం లేదని కూడా తొలిదశ పంచాయతీ ఫలితాలతో స్పష్టంగా తెలిసిపోయిందన్నారు. వచ్చే మూడేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉన్నా పల్లెల్లో పైసా అభివృద్ధి పని జరగదని, గ్రామస్థులు నిర్ధారణకు రావడం వల్లే పంచాయతీ ఎన్నికల్లో అధికార పార్టీకి ఇంతటి ప్రతికూల ఫలితాలు ఎదురయ్యాయని కేటీఆర్ అన్నారు.

# వణికిపోతున్న తెలంగాణ

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణను చలి గజగజ వణికిస్తోంది. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా చలి తీవ్రత అంతటా ఒకేలా ఉంది. గత రెండు మూడు రోజుల నుంచి రాష్ట్రంలో సాధారణం కన్నా 3 నుంచి 4 డిగ్రీల తక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. హైదరాబాద్, దాని పరిసర ప్రాంతాల్లో చాలా చోట్ల సింగిల్ డిజిట్ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ క్రమంలో హైదరాబాద్ వాతావరణ కేంద్రం తీవ్ర హెచ్చరికలు జారీ చేసింది. రానున్న రెండు మూడు రోజులు చలి తీవ్రత ఇలానే అధికంగా ఉంటుందని తెలిపింది. మరీ ముఖ్యంగా ఉదయం, రాత్రి వేళల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వెల్లడించింది. పగటి పూట ఎండ కాసినా చల్లని గాలి ప్రభావం వల్ల పెద్దగా వేడిగా ఉండదని తెలిపింది. గత కొన్ని రోజుల నుంచి ఉష్ణోగ్రతలు క్రమంగా పడిపోవడంతో రాష్ట్రం అంతటా చలి తీవ్రత విపరీతంగా పెరిగిందని తెలిపింది. చలి ప్రభావం పెరగడంతో.. సాయంత్రం ఐదు దాటితే బయటకు వెళ్లాలంటేనే ప్రజలు వణికిపోతున్నారు. తెల్లవారుజామున కూడా మంచు అధికంగా కురుస్తుండటంతో హైవేలపై వెళ్లే డ్రైవర్లు వేగాన్ని తగ్గించి జాగ్రత్తగా ప్రయాణిస్తున్నారు. రాబోయే రెండు మూడు రోజులు ఈ చలి తీవ్రత కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. తెలంగాణలో చాలా ప్రాంతాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల వరకు తగ్గే అవకాశం ఉంది. మధ్య, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో చలి తీవ్రత మరింత పెరుగుతుందని తెలిపింది. కనుక జనాలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది. హిమాలయ ప్రాంతాల నుంచి వీచే ఉత్తర గాలులే చలి తీవ్రత పెరగడానికి ముఖ్య కారణమని వాతావరణ అధికారులు చెబుతున్నారు.



డిసెంబర్ 13వ తేదీన ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి వరంగల్, నిజామాబాద్, జగిత్యాల, మెదక్, సంగారెడ్డి, కామారెడ్డి, సిద్ధిపేట జిల్లాల్లో తీవ్రమైన చలి గాలులు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ క్రమంలో ఆయా జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. అలాగే డిసెంబర్ 14వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా పొడి వాతావరణమే ఉంటుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం అంచనా వేసింది. ఈ రోజు నుంచి ఎలాంటి హెచ్చరికలు లేవని పేర్కొంది. చలి తీవ్రత అధికంగా ఉండటంతో అనారోగ్య సమస్యలతో బాధపడేవారు, చిన్నారులు, వృద్ధుల పట్ల మరింత జాగ్రత్తగా ఉండాలని, వెచ్చని దుస్తులు, ఆహారం తీసుకోవాలని సూచించారు. ఇంట్లో కూడా వెచ్చగా ఉండే ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

సింగిల్ డిజిట్‌కు ఉష్ణోగ్రతలు పడిపోయిన జిల్లాలతో పాటు, మిగిలిన 8 జిల్లాల్లో కూడా కనిష్ఠ ఉష్ణోగ్రతలు 12 డిగ్రీలలోపు నమోదయ్యాయి. హైదరాబాద్ వాతావరణ కేంద్రం లెక్కల ప్రకారం, రాష్ట్రంలోని పలు జిల్లాల్లో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 6 నుంచి 9 డిగ్రీల మధ్య నమోదవుతున్నాయి. ముఖ్యంగా ఆదిలాబాద్, కొమురంభీం ఆసిఫాబాద్, నిర్మల్, మెదక్, సంగారెడ్డి జిల్లాల్లో చలి ప్రభావం అత్యంత ఎక్కువగా ఉంది. ఈ చలి గాలుల కారణంగా జనం ఉదయాన్నే పనులకు వెళ్లడానికి కూడా జంకుతున్నారు. హైదరాబాద్ వాతావరణ కేంద్రం రాష్ట్ర ప్రజలను మరింత అప్రమత్తం చేసింది. రాబోయే మూడు రోజులు చలి తీవ్రత మరింత ఎక్కువ ఉండే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేసింది. ముఖ్యంగా ఉత్తర, పశ్చిమ తెలంగాణ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 5 నుంచి 7 డిగ్రీల వరకు తగ్గుతాయని అంచనా వేసింది. చలి గాలుల ప్రభావం నేపథ్యంలో పలు జిల్లాలకు ఎల్లో అలర్ట్స్ కూడా జారీ చేశారు. ప్రజలు వీలైనంత వరకు జాగ్రత్తగా ఉండాలని, ముఖ్యంగా వృద్ధులు, చిన్న పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. రాజధాని హైదరాబాద్‌లో కూడా చలి తీవ్రత ఏ మాత్రం తగ్గడం లేదు. భాగ్యనగరంలోనూ కనిష్ఠ ఉష్ణోగ్రతలు 9 డిగ్రీలకు చేరుకుంటున్నాయి. శివారు ప్రాంతాల్లో అయితే మినిమం టెంపరేచర్స్ మరింత పడిపోతున్నాయి. అలాగే రంగారెడ్డి జిల్లాలోని మొయినాబాద్ మండలం రెడ్డిపల్లిలో కనిష్ఠ ఉష్ణోగ్రతలు 6 నుంచి 6.5 డిగ్రీల మధ్య నమోదైనట్టుగా తెలుస్తోంది. 'విండ్ చిల్ ఫ్యాక్టర్' తో పాటు, పగటి పూట ఉష్ణోగ్రతల్లో తేడాల కారణంగా చలి తీవ్రత పెరిగి, చల్లటి గాలులు వీస్తున్నాయి. ఈ చలి తీవ్రతకు ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. ఒకటి, పొడిగాలి ప్రభావం. రెండవది, బలంగా వీస్తున్న ఈశాన్య గాలులు . ఈ గాలుల ప్రభావం రాత్రిపూట చల్లదనాన్ని విపరీతంగా పెంచుతున్నాయి. ఈ కారణంగానే ఉష్ణోగ్రతలు సాధారణం కంటే చాలా వరకు తగ్గుముఖం పట్టాయి. ముఖ్యంగా, హైదరాబాద్‌తో సహా మధ్య తెలంగాణ ప్రాంతంలో కూడా ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 3 నుంచి 4 డిగ్రీల వరకు తగ్గే అవకాశం ఉందని అంచనా.

# హైదరాబాద్‌కు మెస్సీ ఫీవర్

- ఫుట్‌బాల్ అభిమానులకు ఈరోజు 13న పండగే పండగ
- ఫుట్‌బాల్ దిగ్గజం మెస్సీ మ్యాచ్ ఆడబోతున్నారు
- ఈ మ్యాచ్‌కు దీనికి ఉప్పల్ స్టేడియం వేదిక కానుంది
- సుమారు 2 వేల మందితో బందోబస్తును ఏర్పాట్లు
- కానీ నల్లమల్ల సాగర్ ప్రాజెక్ట్‌ను తెరపైకి తీసుకువచ్చింది
- రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలు హాజరయ్యే అవకాశం




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ఫుట్‌బాల్ అభిమానులకు ఈరోజు 13న పండగే పండగ. ఎందుకంటే ఫుట్‌బాల్ దిగ్గజ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్‌లో మ్యాచ్ ఆడబోతున్నారన్న విషయం అందరికీ తెలిసిందే. దీనికి ఉప్పల్ స్టేడియం వేదిక కానుంది. అయితే మెస్సీ పాల్గొనే మ్యాచ్‌లో భద్రతాపరమైన లోపాలకు అవకాశం లేకుండా నిర్వహించాలని తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి ఆదేశించారు. క్రీడాకారుడు లియోనెల్ మెస్సీకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఇమేజ్, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మ్యాచ్‌లో పాల్గొంటున్న దృష్ట్యా బందోబస్తు ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని సూచించారు. మెస్సీ ఫుట్‌బాల్ మ్యాచ్ నేపథ్యంలో ఉప్పల్ స్టేడియంలో భద్రతా ఏర్పాట్లను డీజీపీ గురువారం పర్యవేక్షించారు. ప్రేక్షకులు ఎలాంటి నిబంధనలు పాటించాలి, భద్రతా నియమాల గురించి మెట్రోరైళ్లు, ప్రధాన కూడళ్లలో బోర్డులతో ప్రచారం చేయాలని సూచించారు. ట్రాఫిక్ మళ్లింపు వివరాలు ముందే ప్రచారం చేయాలన్నారు. 23 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న స్టేడియంను భద్రతా అవసరాల రీత్యా నాలుగు సెక్టార్లుగా విభజించామని చెప్పారు. 39 వేల మంది సామర్థ్యానికి అనుగుణంగా ఏర్పాట్లు చేశామని వివరించారు. ఈ ఏర్పాట్లు పరిశీలనలో అదనపు డీజీలు మహేశ్ భగవత్, స్వాతి లక్రా, చారుసిన్హా, విజయ్‌కుమార్, రాచకొండ సీపీ సుధీర్‌బాబు, అగ్నిమాపక విభాగం డీజీ విక్రమ్‌సింగ్‌మాన్, హైదరాబాద్ జాయింట్ కమిషనర్ జోయల్ డేవిస్, మల్కాజిగిరి డీసీపీ శ్రీధర్, తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శివసేనారెడ్డి, జీహెచ్‌ఎంసీ విద్యుత్, జలమండలి అధికారులు పాల్గొన్నారు.

'మెస్సీ గోట్ ఇండియా టూర్' కోసం పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, సీఎం రేవంత్ రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు ఈ మ్యాచ్‌లో పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. సాయంత్రం 4 గంటలకు మెస్సీ శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకోనున్నారు. అక్కడి నుంచి బయలుదేరి నేరుగా ఫలక్‌నుమా ప్యాలెస్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌లో పాల్గొననున్నారు. ఒక్క ఉప్పల్ స్టేడియంలోనే రాచకొండ పోలీసులు సుమారు 2 వేల మందితో బందోబస్తును ఏర్పాట్లు చేస్తున్నారు. వీరికి అదనంగా స్టేడియం లోపల 1000 మంది వాలంటీర్లు విధుల్లో ఉండనున్నారు. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఫలక్‌నుమా ప్యాలెస్, ఉప్పల్ స్టేడియం వరకు ప్రయాణించే మార్గాలు ఇప్పటికే ఖరారు అయ్యాయి. ఈనెల 13వ తేదీ రాత్రి కూడా ఫలక్‌నుమా ప్యాలెస్‌లోనే మెస్సీ బస చేయనున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే ప్యాలెస్ పరిసరాలను పోలీసులు పరిశీలించారు. ప్యాలెస్‌కు రాకపోకలు సాగించే మార్గాలు, అక్రమంగా వచ్చేందుకు అవకాశం ఉన్న ప్రాంతాలను పోలీసులు గుర్తిస్తున్నారు. ఉప్పల్ స్టేడియంలో జరిగే మ్యాచ్‌కు టికెట్లు, పాస్‌లు ఉన్నవారు మాత్రమే స్టేడియం దగ్గరకు రావాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. లేనివారిని ఎట్టి పరిస్థితుల్లో అనుమతించమన్నారు. స్టేడియం దగ్గర రద్దీకి అవకాశం లేకుండా అభిమానులు సహకరించాలని తెలిపారు. మ్యాచ్‌కు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వివరించారు.

'మెస్సీ గోట్ ఇండియా టూర్' అనేది ఓ ప్రైవేట్ ఈవెంట్ అయినప్పటికీ రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ప్రత్యేకంగా హాజరు కావాల్సిందిగా కోరినట్లు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. ఢిల్లీ పర్యటన ముగించుకుని హైదరాబాద్ బయలుదేరే ముందు ముఖ్యమంత్రి అక్కడి మీడియాతో మాట్లాడారు. ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ ఫుట్ బాల్ ప్లేయర్ లియోనెల్ మెస్సీ ఈనెల 13న హైదరాబాద్ వస్తున్నారని.. ఓ ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొంటారని సీఎం చెప్పారు. ఈ కార్యక్రమానికి తననూ ప్రత్యేక అతిథిగా పిలిచారని.. అయితే ఇది ప్రభుత్వానికి సంబంధం లేని ఈవెంట్ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వం తరుఫున పూర్తి సహకారం అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెస్సీతోపాటు లూయిస్ సువారెజ్, రోడ్రిగో డి పాల్ వంటి అంతర్జాతీయ క్రీడాకారులు పాల్గొంటారు. అయితే, ఈ కార్యక్రమంలో మెస్సీ వర్సెర్స్ రేవంత్ రెడ్డి జట్లు 5 నిమిషాలపాటు మ్యాచ్ ఆడనున్నారు. మెస్సీతోపాటు ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. అయితే.. ఈ కార్యక్రమానికి సీనియర్ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వస్తున్నారా, లేదా? అన్న విషయంపై ఇంకా స్పష్టత రాలేదు.

## ఫుడ్ పాయిజన్ @ఫుడ్ పాయిజన్

(మొదటిపేజీ తరువాయి)



హాస్పిటల్‌కు తరలించి వైద్యం అందించారు. కాగా, ఈ విషయంపై కింగ్ కోఠి మెడికల్ సూపరింటెండెంట్ సంతోష్ స్పందించారు. విద్యార్థులు రాత్రి వారు తిన్న ఆహారం కలుషితం కావడం వల్ల వాంతులు, విరోచనాలు, కడుపునొప్పితో బాధపడుతున్నారు. డీహైడ్రేషన్ కారణంగా పిల్లలు అస్వస్థతకు గురయ్యారు. ఇప్పుడు అందరి కండిషన్ స్టేబుల్‌గా ఉందని, పిల్లల ఆరోగ్యంపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొన్నారు.

కాంగ్రెస్ పాలనలో నాణ్యమైన ఆహారం అందక గురుకుల విద్యార్థులు దవాఖానాల పాలవుతున్నారు. ఆహార కలుషితంతో (Food Poison) అనారోగ్యాల పాలవుతున్నారు. రెండేండ్లలో దాదాపు 150గురుకులాల్లో ఫుడ్‌పాయిజన్ కేసులు నమోదు కాగా, 2వేల మందికిపైగా విద్యార్థులు దవాఖానాల పాలయ్యారని గణాంకాలే వెల్లడిస్తున్నాయి. క్షేత్రస్థాయిలో కామన్ మెనూకు తిలోదకాలివ్వడం, పాత గుత్తేదారులనే కొనసాగించడం మూలంగానే ఈ దుస్థితి నెలకొన్నదని గురుకుల ఉపాధ్యాయులే వివరిస్తున్నారు. ప్రిన్సిపాళ్లు, గుత్తేదారులు కుమ్మక్కై విద్యార్థుల పొట్టగొడుతున్నారని మండిపడుతున్నారు. తాత్కాలికంగా బాధ్యులను సస్పెండ్ చేసి చేతులు దులుపుకుంటున్నారే తప్ప, ఉన్నతాధికారులు గురుకులాల వైపు కన్నెత్తి చూస్తున్న పరిస్థితి లేదు. ప్రభుత్వం సైతం పట్టనట్టుగానే వ్యవహరిస్తున్నదని విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి.

గురుకులాల్లో పదే పదే ఫుడ్‌పాయిజన్ కేసులు నమోదవుతుండటం రేవంత్ సర్కారు వైఫల్యానికి నిదర్శనంగా నిలుస్తున్నది. వాస్తవంగా గురుకులాల్లో కిరాణాసామగ్రి, పండ్లు, కూరగాయలు, చికెన్, మటన్ సరఫరా, క్యాటరింగ్, స్వీపింగ్ సేవల కోసం ఫిబ్రవరిలో నోటిఫికేషన్ జారీ చేసేవారు. మార్చి, ఏప్రిల్ నాటికి టెండర్ల ప్రక్రియను పూర్తి చేయడం పరిపాటి. ఫలితంగా విద్యా సంవత్సరం ఆరంభం నాటికి అన్నివిధాలుగా కొత్త కాంట్రాక్టర్లు సిద్ధంగా ఉండేవారు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటినుంచి ఇప్పటివరకు కొత్త టెండర్లను ఆహ్వానించలేదు. 202526విద్యాసంవత్సరానికి ఇప్పటివరకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయలేదు. సుదీర్ఘ జాప్యం తరువాత ప్రభుత్వం సరకుల సేకరణపై ప్రాజెక్ట్ మానిటరింగ్ యూనిట్ (పీఎస్‌యూ)ను ఏర్పాటు చేస్తూ జూలైలో ఆదేశాలు జారీచేసింది. ఆ కమిటీ ఆగస్టులో మార్గదర్శకాలు జారీ చేసి, టెండర్లను పిలవగా.. కేవలం 20% చోట్ల మాత్రమే టెండర్లు పూర్తయ్యాయి. ఈ క్రమంలో తమనే కొనసాగించాలని పలువురు పాత గుత్తేదారులు కోర్టును ఆశ్రయించారు. దీంతో టెండర్ల ప్రక్రియ నిలిచిపోయింది. ప్రస్తుతం పాత రేట్లతోనే, పాత గుత్తేదారులతోనే నిర్వహిస్తున్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా ధరలను సవరించకపోవడంతో గుత్తేదారులు థర్డ్ గ్రేడ్ సరుకులను సరఫరా చేస్తున్న దుస్థితి నెలకొన్నది. గుత్తేదారులతో పలువురు ప్రిన్సిపాళ్లు కుమ్మక్కు అవుతుండటంతోపాటు నాణ్యతకు పూర్తిగా తిలోదకాలు ఇచ్చారు. బిల్లులను కూడా ప్రభుత్వం సకాలంలో చెల్లించపోవడమూ గుత్తేదారులు ఇష్టారాజ్యంగా వ్యవహరించడానికి కారణమని తెలుస్తున్నది. విద్యార్థి సంఘాలు, ప్రతిపక్ష బీఆర్‌ఎస్ ఒత్తిడితో ఎట్టకేలకు ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచుతూ ఆగస్టులో ఉత్తర్వులు జారీ చేసింది. కామన్ డైట్‌ను కూడా అట్టహాసంగా ప్రకటించింది. కానీ నెలలు గడుస్తున్నా.. ఆచరణలోకి రాకపోవడం గమనార్హం.గతంలో నల్లగొండ జిల్లా దేవరకొండ మండలం ముదిగొండలోని ఎస్టీ వెల్ఫేర్ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్ ఘటనతోపాటు రాష్ట్రంలో వరుసగా విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనలపై రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ ఆగ్రహం వ్యక్తంచేసింది. దేవరకొండ సంఘటనతోపాటు ఇతర హాస్టళ్లలో ఇలాంటి పరిస్థితులపై వచ్చిన వార్తా కథనాలపై కమిషన్ స్పందిస్తూ సుమోటోగా కేసు నమోదు చేసింది. ఈ ఫుడ్ పాయిజన్ ఘటనలపై సమగ్రమైన నివేదిక ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది.

బాధిత విద్యార్థుల ఆరోగ్య పరిస్థితి, విచారణ ఫలితాలు, నిర్లక్ష్యం వ హించిన సిబ్బందిపై తీసుకున్న చర్యలు, అన్ని హాస్టళ్లలో ఆహార భద్రతను గురించి తీసుకుంటున్న చర్యలు, తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని, అన్ని అంశాలను అందులో పొందుపర్చాలని కోరింది. దేవరకొండ ఎస్టీ గురుకుల బాలికల హాస్టల్‌లో కల్తీ ఆహారం తిని 30మంది పిల్లలు అనారోగ్యం పాలయ్యారు. వాంతులు, విరేచనాలతో దవాఖానల్లో చేరారు. దీంతో మానవ హకుల న్యాయవాది రామారావు ఇమ్మానేని ఈ అంశంపై ఫిర్యాదు చేయడంతో 701/IN/2025 కింద ఎస్‌హెచ్‌ఆర్సీ పరిగణనలోకి తీసుకున్నది. అనంతరం మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా సుమోటోగా తీసుకున్నట్టు ప్రకటించింది.

## ఉంగరం గుర్తుకు ఓటు వేయండి

- విద్యావంతురాలిని ఆశీర్వదించండి
- కల్మొడ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చెక్క రాణి సుభాష్



**విశాలభారతి, మర్పల్లి:** గ్రామంలో ప్రజలకు సేవ చేసేందుకు సర్పంచ్ గా పోటీలో ఉన్నానని ఉంగరం గుర్తుకు ఓటు వేసి తనను భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామం రూపురేఖలు మార్చి చూపిస్తానని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి చెక్క రాణి సుభాష్ అన్నారు. శుక్రవారం ఉదయం స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రజలకు ఓట్లు వేయాలని కోరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండడంతో గ్రామానికి అధిక నిధులు మంజూరవుతాయని ఆ నిధులతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే కాకుండా విద్యావ్యవస్థ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. తాగునీరు, వీధిలైట్లు, మురికి కాలువల పరిశుభ్రత వంటి తదితర అంశాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి ఏ సమస్య రాకుండా చూస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. విద్యావంతురాలుగా తనకు సమాజంపై పూర్తి అవగాహన ఉందని ఓటు వేసి గెలిపించే బాధ్యత ప్రజలది అభివృద్ధి చేసి చూపించే బాధ్యత నాది అని అన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి నల్ల,వీధి స్తంభాలు ఉండే విధంగా చూస్తానన్నారు. గత పాలకుల హయాంలో గ్రామం కొంటుపడిపోయిందని అభివృద్ధికి ఏమాత్రం నోచుకోలేదని ఎక్కడ చెత్త వేసిన చోట అక్కడే ఉందని కనీసం మురుగు కాలువల పూడికతీత పనులు కూడా తీయలేదన్నారు. నిస్వార్థంగా ప్రజలకు సేవ చేసేందుకే ప్రజల ముందుకు వచ్చానని ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులలో ఉత్సాహాన్ని నింపిన క్రీడా సంబరాలు



**హైదరాబాద్, విశాలభారతి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంక్షేమం మరియు క్రీడాస్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్, హైదరాబాద్ జిల్లా ఆధ్వర్యంలో డిసెంబర్ 4వ తేదీ నుండి నిర్వహించిన వార్షిక క్రీడా పోటీలు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఈ తొమ్మిది రోజుల క్రీడా సంబరాలలో హైదరాబాద్ జిల్లా పరిధిలోని వివిధ శాఖల నుండి వందలాది మంది ఉద్యోగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. క్రికెట్, వాలీబాల్, షటిల్, అథ్లెటిక్స్ వంటి పలు క్రీడా విభాగాలలో ఉద్యోగులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ ముగింపు కార్యక్రమానికి తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ సెంట్రల్ యూనియన్ నుండి ముఖ్య అతిథులుగా విచ్చేశారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన హైదరాబాద్ జిల్లా యూనియన్ అధ్యక్షులు విక్రమ్ కుమార్ మాట్లాడుతూ.. క్రీడలు ఉద్యోగుల మధ్య బంధాలను బలోపేతం చేస్తాయని తెలిపారు. ఈ సందర్భంగా, క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతులు, త్వరలో జరగబోయే యూనియన్ డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో అందజేయబడుతుందని ఆయన ముఖ్య ప్రకటన చేశారు.

## సింగరాజుపల్లిలో ఊపందుకున్న కాంగ్రెస్ ప్రచారం



**దేవరుప్పుల, విశాలభారతి:** మండలం గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి కొండ ఊర్మిళ మల్లారెడ్డి నాయకులు ఆధ్వర్యంలో ఈరోజు ప్రచారం సమావేశం నిర్వహించారు. గ్రామంలో ఇంటింటి ప్రచారంలో భాగంగా కార్యక్రమానికి మహిళలు యువత భారీగా స్పందించారు. సమావేశానికి హాజరైన నియోజకవర్గ ఇన్చార్జ్ కాంగ్రెస్ పార్టీ ఝాన్సీ రెడ్డి ఈ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ బలపరిచిన కొండ ఊర్మిళ మల్లారెడ్డి గారిని గెలిపించి గ్రామాభివృద్ధికి కొత్త దిశలో ముందుకు తీసువెళ్లాలని కోరి గ్రామస్థాయి సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటామని తెలిపారు.

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన కార్పొరేటర్

**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** హయత్‌నగర్ డివిజన్‌కు చెందిన కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి హయత్‌నగర్ రాఘవేంద్ర కాలనీలోని కాలనీ సంక్షేమ సంఘం భవనంలో జరిగిన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాఘవేంద్ర కాలనీ వారు ప్రతి సంవత్సరం ప్రచురించే నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఈ సందర్భంగా కార్పొరేటర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంతో పాటుగా కాలనీకి చెందిన సీనియర్ సిటిజన్ రాపోలు నర్సింహా జన్మదినాన్ని కూడా ఘనంగా జరిపారు. కార్పొరేటర్ నవజీవన్ రెడ్డికి శాలువా కప్పి సన్మానం చేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడిన కార్పొరేటర్.. రాఘవేంద్ర కాలనీ సంక్షేమ సంఘం ప్రతీ సంవత్సరం నిర్వహించే స్ఫూర్తిదాయక కార్యక్రమాలు కాలనీ అభివృద్ధికి ఎంతో దోహదం చేస్తున్నాయి. కొత్త సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణలో పాల్గొనడం నాకు ఆనందంగా ఉంది. ఈ కార్యక్రమంలో రాఘవేంద్ర కాలనీ సీనియర్ సిటిజన్ సంక్షేమ సంఘం సభ్యులు, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.




## పాత నక్ష రోడ్డుకు కొత్త ఊపిరి

**కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**



విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ : హయత్‌నగర్ జాతీయ రహదారి నుంచి తట్టి అన్నారం వెళ్లే పాత నక్ష రోడ్డును పునరుద్ధరించేందుకు జరుగుతున్న ప్రయత్నాలకు పెద్ద ఊపిరి లభించింది. ఎప్పటి నుంచో వివాదాలు, భూ సమస్యలతో నిలిచిపోయిన ఈ రహదారి పనులను తిరిగి ప్రారంభించేందుకు మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ముందడుగు వేశారు. పునరుద్ధరించేందుకు సీసీ రోడ్డు పనులు భూమి యజమానుల అభ్యంతరాల కారణంగా ఆగిపోవడంతో, కార్పొరేటర్ నర్సింహ్మా రెడ్డి భూమి యజమానులు, కాలనీ సంక్షేమ సంఘాల అధ్యక్షులు, కాలనీవాసులతో కలిసి సమావేశమై వారి అభ్యంతరాలను స్వీకరించి తిరిగి పనులు ప్రారంభించేందుకు అంగీకారం తీసుకున్నారు. త్వరలోనే రోడ్డు పునరుద్ధరణ పనులు ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ..ఈ పాత నక్ష రోడ్డు పునరుద్ధరణ విషయం ఎన్నో ఏళ్లుగా ఉన్నటువంటి సమస్యను నేను కార్పొరేటర్‌గా ఎన్నికైన నాటి నుండి ఇక్కడి కాలనీవాసులతో కలిసి నిరంతరం శ్రమించాం. ఇప్పుడు భూయజమానులు సహకరించడంతో సమస్యకు పరిష్కారం లభించింది. భూమి యజమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు. రాబోయే రోజుల్లో రోడ్డు పనులు వేగవంతంగా చేపడతాం అని పేర్కొన్నారు. ఈ రహదారి పునరుద్ధరణతో కలిగే లాభాలు రోడ్డు పూర్తయ్యేలా చేస్తే—తట్టి అన్నారం గ్రామం,బొమ్మల గుడి పరిసరాల్లోని 20-30 కాలనీలు,నేరుగా జాతీయ రహదారి, కుంట్లూర్ రోడ్ వైపు సులభంగా చేరుకునే అవకాశం ఉంటుంది. రహదారి విస్తరణకు ఇళ్లను నిర్మించిన వారు కూడా సహకరిస్తారని కార్పొరేటర్ ఆశాభావం వ్యక్తం చేశారు.కాలనీల ఐక్యతతో సాధ్యమైన పని శుక్రవారం రోజు జరిగిన చర్చల్లో 20-30 కాలనీల సంక్షేమ సంఘాల అధ్యక్షులు ఒకే వేదికపై నిలిచి, రోడ్డు ఆపుతున్న భూయజమానులతో మాట్లాడి వారిని ఒప్పించడం సానుకూల ఫలితాన్ని ఇచ్చింది. పాత నక్ష రోడ్డు పునరుద్ధరణలో ఇది కీలక మలుపుగా నిలిచిందని కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో భూయజమానులు కందాల మోహన్ రెడ్డి, విష్ణు నగర్, విజయనగర్, దుర్గా నగర్, సిరి హిల్స్, శివం హిల్స్, శివగంగా, శ్రీ కృష్ణ హిల్స్, కృష్ణానగర్, నాగార్జున కాలనీ, ఫేస్-2 కాలనీలు ప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు

- బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్



**చౌటుప్పల్, విశాలభారతి:** మున్సిపల్ కేంద్రంలోని లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన ఉష్కాగుల సురేష్ వాళ్ళ మాతృమూర్తి వసంత గారి దశదినకర్మలో శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ మున్సిపల్ పార్టీ అధ్యక్షులు సూర్వి నరసింహ గౌడ్,ఉష్కాగుల రమేష్ గౌడ్,శ్రీనివాస్ గౌడ్,వెంకటేష్ బిక్షపతి వర్కాల రవి,పాండు,బొంగు రాజు,రాములు,దుర్గపతి,శ్రీశైలం,కృష్ణ స్వామి, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సభ్యులను సన్మానించిన తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, విశాలభారతి:**

రాజేంద్ర నగర్ నియోజకవర్గ శంషాబాద్ మండలంలోని నానాజీ పూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో గ్రామ సర్పంచ్ గా గెలుపొందిన నానాజీపూర్ సర్పంచ్ మైలారం సురేఖ రాజు, ఉప సర్పంచ్(6వ వార్డు): ఎ విజయ్ కుమార్ వార్డు సభ్యుడు(1వ వార్డు):మున్నూరు సిద్దులు వార్డు సభ్యురాలు (3) : మైలారం రాధిక శ్రీనివాస్ తదితరులు రాజేంద్ర నగర్ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి నివాసానికి చేరుకొని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి అందరినీ శాలువాలతో ఘనంగా సత్కరించి అందరికీ శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఊరిని మన సొంత ఇంటిలాగా చూసుకోవాలని ప్రజలను మనతో కుటుంబ సభ్యుల వలె చూసుకోవాలని వారికి సూచించడం జరిగింది. ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి ఎల్లపుడు కృషి చేయాలని తెలియజేయడం జరిగింది. ఎలాంటి బేధాభిప్రాయాలు లేకుండా అందరూ కలిసి కట్టుగా ఉంటూ గ్రామ అభివృద్ధికి పాటుపడాలని ప్రతి ఒకరికి సూచించడం జరిగింది. మీకు వచ్చిన మంచి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదే విధంగా ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం చాలా గొప్ప అవకాశమని ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని మరొకసారి తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వంగ మహేందర్ రెడ్డి, మైలారం శివలింగం, టి.సిద్దేశ్వర గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, కె వెంకటేష్ గౌడ్, ఏ. సంతోష్ యాదవ్, పి. రమేష్, ఏ శివ లింగం, వీరేష్ చారి, జె. శ్రీనివాస్, వి శివ యాదవ్, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రాజెక్టులపై సమరం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

పోలవరం నల్లమల సాగర్ ఇరిగేషన్ ప్రాజెక్టుపై తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఏపీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టులో అభ్యంతరాలు దాఖలు చేయాలని నిర్ణయించింది. మరోవైపు ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో శనివారం మధ్యాహ్నం 12 గంటలకు సన్నాహక సమావేశం నిర్వహించనున్నారు. బనకచర్లపై వెనక్కి తగ్గిన ఏపీ ప్రభుత్వం కొత్తగా పోలవరం నల్లమల సాగర్ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌ను తెరపైకి తీసుకువచ్చిన సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్ నిర్మాణం కోసం వేగంగా కసరత్తు చేసే పనిలో ఉంటోంది. ఏపీ సీఎం చంద్రబాబు కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తూ అధికారులకు దిశానిర్దేశం చేస్తున్నారు. బనకచర్ల ప్రాజెక్ట్ విషయంలోనూ ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య పెద్ద వివాదమే చేలరేగింది. కేంద్ర ప్రభుత్వం తరపున కూడా ఆశించిన స్థాయిలో అనుమతులు రాకపోవటంతో... ఏపీ సర్కార్ వెనక్కి తగ్గింది. డీపీఆర్ లను కూడా రద్దు చేసింది. ఆ వెంటనే పోలవరం నలమల సాగర్ ప్రాజెక్ట్ ను తెరపైకి తీసుకువచ్చింది. ఈ కొత్త ఇరిగేషన్ ప్రాజెక్ట్ విషయంలో ఏపీ సర్కార్ ను అడ్డుకోవాలని తెలంగాణ సర్కార్ నిర్ణయించింది. ఏపీ ప్రభుత్వంపై సుప్రీంకోర్టులో అభ్యంతరాలు దాఖలు చేసేందుకు సిద్ధమైంది. ఈ కేసుకు సంబంధించి సుప్రీంకోర్టులో తెలంగాణ తరపున ప్రాతినిధ్యం వహించాలని సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్విని రాష్ట్ర ప్రభుత్వం అభ్యర్థించింది. ఈనెల 13వ తేదీ పోలవరంబనకచర్ల సుప్రీంకోర్టు కేసుపై ఢిల్లీలోని తెలంగాణ భవన్ లో మధ్యాహ్నం 12 గంటలకు సన్నాహక సమావేశం నిర్వహించనున్నారు. 13వ తేదీ మధ్యాహ్నం 2.30 గంటలకు అభిషేక్ మను సింఘ్వితో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సమావేశమవుతారు. ఏపీ సర్కార్ తలపెట్టిన ప్రాజెక్ట్ పై లోతుగా చర్చించనున్నారు. ఆపై న్యాయపోరాటానికి దిగే అవకాశం ఉంది. ఇక ఇటీవలనే పోలవరం నలమల సాగర్ డీపీఆర్ రూపకల్పన కోసం టెండర్లను పిలిచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే నల్లమలసాగర్ లింక్‌ను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నాలు ముమ్మరం చేస్తోంది. అన్ని ఆధారాలతో సుప్రీంకోర్టులో పోరాటం చేయాలని తెలంగాణ సర్కార్ చూస్తోంది.

ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పనులను త్వరలోనే మొదలు పెట్టాలని ఇటీవలే సీఎం చంద్రబాబు కూడా అధికారులను ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల గోదావరి వరద జలాలను బొల్లాపల్లి, నల్లమల సాగర్‌లకు, అలాగే, నాగార్జున సాగర్ నుంచి 50 టీఎంసీల కృష్ణా వరద జలాలను బొల్లాపల్లికి తరలించే యోచన చేయాలని సూచించారు. ముందుగా ప్రతిపాదించిన గోదావరి బనకచర్ల ప్రాజెక్ట్ ను మొత్తం రూ.80,112 కోట్లతో ఏపీ ప్రభుత్వం ప్రతిపాదించింది. ఇందుకోసం జలహారతి కార్పొరేషన్ ఏర్పాటుకు కూడా కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఈ ప్రాజెక్ట్ ను మొత్తం 3 దశల్లో పూర్తి చేయాలని నిర్ణయించింది. పోలవరం కుడి కాల్వ ద్వారా కృష్ణా నదిలోకి... అక్కడి నుంచి నాగార్జునసాగర్ కుడికాలువ ద్వారా కొత్తగా నిర్మించే బొల్లాపల్లి రిజర్వాయర్‌లోకి తీసుకోనుంది. అక్కడ్నుంచి బనకచర్ల క్రాస్ రెగ్యులేటర్‌కు తరలించాలనేది ఏపీ సర్కార్ ప్లాన్. వీటి కోసమే టెండర్లను ఆహ్వానించింది. కానీ పలువైపుల నుంచి వచ్చిన అభ్యంతరాల నేపథ్యంలో వెనక్కి తగ్గింది. పోలవరం నుంచి వరద జలాల తరలింపును బనకచర్ల వరకు కాకుండా మధ్యలో నల్లమల సాగర్ వరకే పరిమితం చేయాలని ఏపీ సర్కార్ నిర్ణయించింది. గతంలో ప్రతిపాదించిన ప్రాజెక్టుతో పోల్చితే... ఈ కొత్త అనుసంధానంతో భారీగా వ్యయం తగ్గే అవకాశం ఉంది.

వాస్తవానికి 1995లోనే ఉమ్మడి ఏపీ ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టును చేపట్టింది. శ్రీశైలం బ్యాక్ వాటర్ ఆధారంగా 3 వేల క్యూసెక్కుల సామర్థ్యంతో చేపట్టిన ఆ ప్రాజెక్టు కెపాసిటీని 2005లో 11,500 క్యూసెక్కులకు పెంచింది. ఇక్కడి నుంచి రెండు సొరంగాల ద్వారా నల్లమలసాగర్‌కు తరలించాలనే ప్రతిపాదన ఉండేది. అయితే, దీనిపై అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. శ్రీశైలం నుంచి జలదోపిడీపై ఫిర్యాదులూ వెళ్లాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా బనకచర్లను విరమించుకుని బొల్లాపల్లి రిజర్వాయర్ నుంచి నల్లమలసాగర్‌కు నీటిని మళ్లించాలనేది ఏపీ ప్లాన్‌గా చెబుతున్నారు. బనకచర్ల లింక్‌లో భాగంగా రోజూ 2 టీఎంసీల చొప్పున వంద రోజుల పాటు 200 టీఎంసీల నీటిని తరలించాలని ప్లాన్ వేసిన ఏపీ.. ఇప్పుడు పోలవరం-నల్లమలసాగర్ లింక్‌లోనూ రోజూ 2 టీఎంసీల చొప్పున నీటిని తరలిస్తామని స్పష్టం చేసింది. బొల్లాపల్లి రిజర్వాయర్ సామర్థ్యం యథావిధిగా 150 టీఎంసీలను అలాగే ఉంచింది. మొత్తంగా ఈ ప్రాజెక్టును రూ.59 వేల కోట్లతో చేపట్టనున్నట్టు సమాచారం. ఇక, భవిష్యత్‌లో నల్లమల సాగర్ నుంచి బనకచర్లకూ విస్తరించే అవకాశాలూ ఉన్నాయన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కాగా, ఇప్పటికే ఉన్న ప్రతిపాదనలే కాకుండా.. మరో ప్రతిపాదనను ఏపీ తెరపైకి తీసుకొచ్చింది. సెగ్మెంట్ 1లో భాగంగా భోలేరావ్ ట్యాంక్ నుంచి వైకుంతపురానికి టన్నెల్, అక్విడక్ట్ ద్వారా నీటి తరలింపుపైనా డీపీఆర్ స్టడీ చేయాలని టెండర్ డాక్యుమెంట్లలో ఏపీ పేర్కొంది. దాంతో పాటు సెగ్మెంట్ 3లో లింక్ కెనాల్ నిర్మాణంపైనా స్టడీ చేయాలని తెలిపింది.

# కిషోర్ విజయానికి బాటలు వేసిన కూటమి

- ఎన్నికల మేనిఫెస్టోకు కట్టుబడి ఉన్న
- సారపాక అభివృద్ధికి బాటలు వేస్తా
- గుగులోతు కిషోర్ శివరాం నాయక్
- ఉపసర్పంచ్ గా కన్నెదారి రమేష్ తెలుగుదేశం



**బూర్గంపాడు, విశాలభారతి:** సారపాక మేజర్ గ్రామ పంచాయితీ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి గుగులోత్ కిషోర్ శివరాం నాయక్ ఘన విజయం సాధించారు. కూటమి అభ్యర్థుల మద్దతు స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్ల దీవెనలు మెండుగా ఉండటంతో ప్రత్యర్థుల ఊహకందని విజయాన్ని సారపాక ప్రజలు కిషోర్ కు కట్టబెట్టారు. అత్యధిక వార్డులు కూటమి కైవసం చేసుకోవడంతో కుటమి అభ్యర్థుల్లో పండుగ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థి కిషోర్ కు మద్దతుగా గత కొన్ని రోజులుగా కాంగ్రెస్, తెలుగుదేశం, సిపిఐ, సిపిఎం, ఐటిసి, టి ఎన్ టి యు సి ,టి ఎన్ టి యు సి, ఐ ఎన్ టి యు సి , మరియు ఇండిపెండంట్ నాయకులు కార్యకర్తలు గ్రామంలో విస్తృతంగా ఊరు వాడ తిరిగి ప్రచారం చేసి , కాంగ్రెస్ అభ్యర్థి కిషోర్ శివరాం నాయక్ విజయానికి బాటలు వేశారు. ఈ సందర్భంగా కిషోర్ మాట్లాడుతూ సారపాక సమగ్ర అభివృద్ధికి ప్రజలకు ఇచ్చిన మ్యానిఫెస్టో అమలు కు కట్టుబడి ఉన్నానని ఆయన తెలియజేశారు. అనంతరం తెలుగుదేశం పార్టీ కి చెందిన కన్నేదారి రమేష్ ను ఉప సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.

# పాలు కుటుంబాలను పరామర్శించిన కొత్తగూడెం ఎమ్మెల్యే



**పాల్వంచ:** పాల్వంచ చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు పట్టణ ప్రముఖులు చింత వెంకటరావు గారి దశదిన కార్యం వరలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు గురువారం జరిగింది. ఈ కార్యక్రమంకు హాజరైన సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభసభ్యులు కూనంనేని సాంబశివరావు, చింత వెంకటరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ పరిధిలోని చాకలి బజార్ నందు కేటీపీఎస్ మాజీ ఉద్యోగి ధర్మరాజుల చంద్రయ్య దశదిన కార్యక్రమాలకు హాజరై చంద్రయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వెంకటరావు, చంద్రయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలిపారు. ఎమ్మెల్యే కూనంనేని వెంట నివాళులు అర్పించిన వారిలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్, జిల్లా సమితి సభ్యులు డి సుధాకర్, అన్నారపు వెంకటేశ్వర్లు, శనగారపు శ్రీనివాసరావు నరహరి నాగేశ్వరరావు, గేదగాని సత్యనారాయణ, బాబు, కృష్ణ, గిరి, సాయిరాం, సాంబశివరావు తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ గృహాల భూమి పూజ చేసిన కాంగ్రెస్ నాయకులు



**నిజామాబాద్, విశాలభారతి:** మాక్లూర్ మండలం మాణిక్ బండారు గ్రామంలో మన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మరియు టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ , ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇల్లు, కాంగ్రెస్ పార్టీ ఆర్మూర్ ఇంచార్జ్ వినయ్ రెడ్డి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు తలారి ఎర్రన్న మాజీ కాంగ్రెస్ పార్టీ రాయల్ సింగ్ కార్పొరేటర్ ఆధ్వర్యంలో మరియు కాంగ్రెస్ పార్టీ విలేజ్ అధ్యక్షులు టి.ఎన్.రెడ్డి అధ్యక్షతన, ఇందిరా అమ్మాయిలకు ముగ్గు వేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, ఆకుల రవి. పోతాజీ సికిందర్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, జి పెద్దమ్మ ఎల్ల చిన్న. లెక్కలు కిరణ్ కుమార్ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# ట్రైనీ ఐఏఎస్‌ని సన్మానించిన మున్సిపల్ కమిషనర్



**నిజామాబాద్, విశాలభారతి:** భీమ్‌గల్ పురపాలక కార్యాలయంలో మూడు వారాలపాటు మున్సిపాలిటీలో శిక్షణ విచ్చేసిన ఐఎఎస్ కుమారి కరోలిన్ చింగ్థియన్మావి కి శుక్రవారంతో శిక్షణ ముగించుకోగా వారిని శాలువాతో సన్మానించి బొకే అందించడం జరిగిందని కమిషనర్ గోపు గంగాధర్ తెలిపారు. ఈ సందర్భంగా ఐఏఎస్ కుమారి కరోలిన్ చింగ్థియన్మావి మాట్లాడుతూ భీమ్‌గల్ మున్సిపాలిటీ కి వచ్చి కొన్ని అనుభవాలు నేర్చుకోవడం జరిగిందని మరియు మున్సిపల్ చట్టంపై అవగాహన కలగడం జరిగిందని అలాగే మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పై అవగాహన కల్పించుకోవడం జరిగిందన్నారు. నా జీవిత కాలంలో ఈ అనుభవాలు చిరస్థాయిగా గుర్తుంటాయన్నారు శిక్షణకు సహకరించిన భీమ్‌గల్ పట్టణ ప్రజలకు మరియు మున్సిపల్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ట్రైని ఐఏఎస్ అధికారిని వచ్చిన తర్వాత కొన్ని సమస్యలు పరిష్కారం జరిగిందని కమిషనర్ అన్నారూ.మా మున్సిపాలిటీ కి శిక్షణకు ఐఏఎస్ మేడం రావడం మాకు గర్వంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో తాసిల్దార్ షబ్బీర్ మున్సిపల్ ఏఈ శ్రీ కుమార్ మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆదరించి మళ్లీ నన్ను గెలిపించండి

- గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడతా

**నిజామాబాద్, విశాలభారతి:** మాక్లూర్ మండలం అమ్రాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి లక్ష్మి సూరజి ఆదరించి మల్లి మరోసారి తనను గెలిపించాలని అమ్రాద్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి లక్ష్మి సూరజీ ఓటర్లను అభ్యర్థించారు. గ్రామంలో శుక్రవారం ప్రచారం నిర్వహిస్తూ తనకు ఓటు వేయాలని గెలిచిన పిదప గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడతానని ఓటర్లను కోరారు.ఆర్మూర్ నియోజకవర్గం ఇంచార్జ్ పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి సహకారంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు విస్తృతంగా జరిగాయని భవిష్యత్తులో కూడా మరింత గా గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉండి గ్రామ సమస్యలను పరిష్కరించడంలో ముందున్నానని... భవిష్యత్తులో కూడా అందుబాటు లో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తానని అన్నారు. గ్రామపంచాయతీ నూతన భవనం, ప్రభుత్వ పాఠశాల నూతన భవనం, ప్రభుత్వ ఆసుపత్రి భవనం, నిరంతరం గ్రామ పారిశుధ్యం,, కుల సంఘాల భవనాల నిర్మాణానికి నిధులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇలా అనేక రంగాలలో గ్రామ అభివృద్ధికి పాటుపడ్డానని అన్నారు. అను నిత్యం గ్రామ ప్రజలకు అందుబాటులో ఉండి సేవ చేశాను ముమ్ముందు కూడా రెట్టింపు ఉత్సాహంతో గ్రామాన్ని అభివృద్ధి పరుస్తానని ఓటర్లకు హామీ ఇచ్చారు. తనను మళ్ళీ దీవించి, అమూల్యమైన ఓటును బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గ్రామ అభివృద్ధికి తొడ్పడాలని కోరారు.



# కెసిఆర్ హయాంలోనే గ్రామీణ పల్లెలు అభివృద్ధి

- కాంగ్రెస్ పాలనలో అభివృద్ధికి ఆమడ దూరంలో గ్రామాలు
- ప్రభుత్వ పాలనకు ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలి
- మెజార్టీతో గెలిపించాలని బిఆర్ఎస్ మండల పార్టీ పిలుపు



**కోదాడ, విశాలాభారతి:** పది సంవత్సరాల కెసిఆర్ పాలనలోనే తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీలలో గణనీయమైన అభివృద్ధి సాధించి గ్రామ స్వరాజ్యం వెల్లివిరిసిందని, 60 ఏళ్లలో జరగని అభివృద్ధి పదేళ్ల కేసీఆర్ పాలనలో జరిగిందని, గ్రామీణపల్లెలు, తాండాలు, గూడాలు మహానగరాల వరకు అన్ని రంగాలలో కేసీఆర్ ప్రభుత్వం అభివృద్ధిని పరుగులు పెట్టించిందని మునగాల మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, మండల అధ్యక్షుడు తొగరు రమేష్ అన్నారు, శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక పార్టీ కార్యాలయంలో మునగాల గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వేట. నాగలక్ష్మి శివాజీ దంపతులతో పాటు, పార్టీమండల నాయకులతో కలిసి పత్రిక విలేకరుల సమావేశం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత శాసనసభ ఎన్నికల సందర్భంగా 6 గ్యారెంటీలు, 420 హామీలతో ప్రజల్ని నమ్మించి మోసంచేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ సారధ్యంలోని రేవంత్ ప్రభుత్వం నేటి వరకు ఏఒక్క హామీని నెరవేర్చకుండా ప్రజల్ని మోసం చేసిందని, గ్రామీణ పల్లెల్లో గత రెండు సంవత్సరాలుగా పరిపాలన స్తంభించి పల్లెల్లో అభివృద్ధి పడకేసిందని, కనీసం డ్రైనేజీ గుంటల్లో, మురుకు కాలవల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లే నాధుడు లేక ,వీధిలైట్లు పారిశుద్ధ్య చర్యలు మంచినీటి సరఫరా వంటి మౌలిక సదుపాయాల కల్పన లేక పల్లె జనం అల్లాడుతున్నారని, నాటి పదేండ్ల పాలనలో కెసిఆర్ తండాలను సైతం గ్రామపంచాయతీగా తీర్చిదిద్ది, ప్రతి చిన్న గ్రామపంచాయతీ నుండి మేజర్ గ్రామపంచాయతీల వరకు ఇంటింటికి చెత్త బుట్టలు పంచి, వీధుల్లో చెత్తాచెదారం ఇతర వ్యర్థాలను ఎత్తేందుకు ప్రతి గ్రామపంచాయతీకి ట్రాక్టర్ అందించి, నిరంతరం గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపడుతూ పల్లెల్ని పరిశుభ్రంగా ఉంచారని, ప్రతి వీధిలో వీధిలైట్లు నిరంతరం మురుగునీటి కాలువలో బ్లీచింగ్ పౌడర్ చల్లించడం, ప్రతి గ్రామానికి వన నర్సరీ, పల్లె ప్రకృతి వనం, క్రీడా ప్రాగణం ఏర్పాటు, క్లస్టర్ల వారీగా రైతుల కోసం రైతు వేదికల ఏర్పాటు, పచ్చదనం పెంచేందుకు వనమహోత్సవంలో చెట్లు నాటడం, గ్రామంలోని రోడ్లన్నీ సీసీ రోడ్డు గా మార్చడం, డ్రైనేజీ కాలువల నిర్మాణం, ఇంటింటికి మిషన్ భగీరథ మంచినీరు పంపిణీ, మిషన్ కాకతీయ పథకంతో చెరువుల్లో మట్టి తొలగించి చెరువు నీటిసామర్థ్యం పెంచడం, ఇలా అనేక సంక్షేమ పథకాలతో గ్రామ స్వరాజ్యం దిశగా పల్లెలు అభివృద్ధి దిశలో ముందుకుసాగుతూ దేశస్థాయిలో ఎన్నో విశిష్టమైన అవార్డులు అందుకొని దేశం మొత్తం తెలంగాణ రాష్ట్రం వైపు చూసేలా మన బాపు కెసిఆర్ పరిపాలన ఉన్నదని, కావున ప్రజలందరూ మరొకసారి నాటి కేసిఆర్ ప్రజారంజక పరిపాలనకు మద్దతు తెలుపుతూ, ప్రస్తుత గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండలంలోని 22 గ్రామ పంచాయతీల పరిధిలో సర్పంచ్ మరియు వార్డు సభ్యులుగా పోటీ చేస్తున్న స్థానిక బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు మరియు బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులకు మీ అమూల్యమైన ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో వారిని గెలిపించాలని వారు ఈ సందర్భంగా ఓటర్లకు విజ్ఞప్తి చేశారు, ఈ కార్యక్రమంలో మునగాల పిఎసిఎస్ చైర్మన్ కంది బండ సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు ఉడుం కృష్ణ, ఎల్.పి.రామయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి కరపత్రాలు ఆవిష్కరణ

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**భద్రాది కొత్తగూడెం, విశాలభారతి:** ఈనెల 29 మరియు 30 వ తేదీలలో జరిగే ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తులకు తెలిసే విధంగా దానికి సంబంధించిన గోడ పత్రికలు ఆవిష్కరించడం జరిగిందని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. శుక్రవారం నాడు జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన చాంబర్లో ఈనెలలో శ్రీ సీతారామచంద్ర స్వామి వారి తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంనకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చే విధంగా పూర్తి సమాచారం తెలియడానికి గోడపత్రికలను ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే కాకుండా రాష్ట్రమంతటా అంటించడం జరుగుతుందని అన్నారు. అలాగే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి మరియు ఏర్పాట్లపై సోమవారం నాడు 15 తేదీ మధ్యాహ్నం 3:30 గంటలకు సబ్ కలెక్టర్ రేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలోడివిజనల్ లెవెల్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగిందని, ముక్కోటి ఏకాదశి కార్యక్రమాన్ని పురస్కరించుకొని తెప్పోత్సవం, ఉత్తర ద్వార దర్శనంనకు వివిధ రాష్ట్రాల నుండి వచ్చే భక్తులకు కల్పించవలసిన వసతి సౌకర్యాలపై సంబంధిత డివిజన్ అధికారులు పూర్తి స్థాయి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో దామోదర్ రావు మరియు అర్చక స్వాములు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విస్తృత ప్రచారం చేస్తున్న వనమా వెంకటేశ్వరరావు



**పాల్వంచ, విశాలభారతి:** పాల్వంచ మండలంలోని జగన్నాధపురం రంగాపురం పంచాయతీలలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థుల విజయానికి మాజీ మంత్రి కొత్తగూడెం నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరరావు విస్తృత పర్యటన చేసి ప్రచారం చేశారు ఈ సందర్భంగా వనమా మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి అవిశ్రాంతంగా పనిచేశానని నేను చేసిన పనులే బిఆర్ఎస్ అభ్యర్థుల విజయానికి తోడ్పాటు అందించాలని వనమా కోరారు తెలంగాణ అభివృద్ధి కేసీఆర్ హయాంలోనే జరిగిందని వనమా అన్నారు 10 సంవత్సరాల కెసిఆర్ పరిపాలన స్వర్ణ యుగం అని అన్నారు మాయమాటలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలప్పుడు ఇచ్చినటువంటి వాగ్దానాలను తుంగలో తొక్కిందన్నారు, కేసీఆర్ హయాంలో పంచాయితీలు సస్యశ్యామలంగా ఉన్నాయని అన్నారు ప్రతి పంచాయతీలో మౌలిక సదుపాయాలు కల్పించినటువంటి వ్యక్తి కెసిఆర్ మాత్రమే అన్నారు అక్కడ కేసీఆర్ ఇక్కడ నేను కలిసి కొత్తగూడెం నియోజకవర్గంలో వేలకోట్లతో అభివృద్ధి పరచామన్నారు పాండురంగాపురం బ్రిడ్జి దంతలబోరి బ్రిడ్జి యానం బైలు వద్ద బ్రిడ్జి ప్యాడ్చారు వద్ద బ్రిడ్జి పెనుబల్లి వద్ద బ్రిడ్జి సుజాతనగర్ వద్ద బ్రిడ్జి నా హయాంలోనే కట్టించానన్నారు జగన్నాధపురం బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి ధర్మ సోత్రం రమేష్‌ను మరియు రంగాపురం శ్రీను భార్యను గెలిపించాలని వనమా కోరారు ఈ కార్యక్రమంలో వనమా రాఘవేందర్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు కిలారి నాగేశ్వరరావు గారు ,పాల్వంచ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మల్లెల శ్రీరామ్ మూర్తి రమణమూర్తి నాయుడు కంపెల్లి కనకేష్ ,ఆర్ వి రమణ ,తెలంగాణ సురేష్, పాల్వంచ పట్టణ బిఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు బట్టు మంజుల , బిఆర్ఎస్ మహిళా నాయకురాలు సింధు తపస్వి, దాసరి నాగేశ్వరరావు ,వాసుమల్ల గౌతం తదితరులు పాల్గొన్నారు.

# న్యాయవాదుల పూర్తి సమస్యల పరిష్కారానికి కృషి



- హైకోర్టు న్యాయవాది పొన్నం అశోక్ గౌడ్

**మహబూబాబాద్, విశాలభారతి:** న్యాయవాదుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని మొదటి సారిగా బార్ కౌన్సిల్ సభ్యుడిగా పోటీ చేస్తున్నాననీ, 2011లో, 2021లో హైకోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షుడుగా న్యాయవాదుల సమస్యలపై సేవలందించిన పొన్నం అశోక్ గౌడ్ తెలిపారు. శుక్రవారం మహబూబాబాద్ బార్ అసోసియేషన్ న్యాయవాదుల తో అయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదు లపై జరుగుతున్న దాడులను అరికట్టాలంటే దాడులు చేసిన వారిపై కఠిన శిక్షలు ఉండేలా న్యాయవాదుల రక్షణ చట్టం ఉండాలని అయన డిమాండ్ చేశారు. న్యాయవాదులపై దాడులు జరిగినప్పుడు కేవలం రాష్ట్రవ్యాప్తంగా బార్ అసోసియేషన్ లు మాత్రమే స్పందిస్తున్నాయని, ఇప్పటివరకు బార్ కౌన్సిల్ లు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. ప్రమాదాలు జరిగినప్పుడు న్యాయవాదులకు ఇచ్చే బీమాను 5 లక్షలకు పైగా పెంచడానికి కృషి చేస్తానని. స్టేషన్ బెయిల్ లను రద్దు చేస్తే చాలామంది న్యాయవాదులకు ఉపాధి కలుగుతుందని, దీనివల్ల అందరికీ న్యాయం జరుగుతుందని అన్నారు. జూనియర్ న్యాయవాదులు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారికి నెల నెల స్టైఫండ్ ఇవ్వాలన్నారు. జూనియర్ న్యాయవాదులందరికీ బార్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు ప్రత్యేకమైన శిక్షణను అందిస్తూ వారిలో నైపుణ్యాలు మెరుగుపరుచేల కృషి చేస్తా అని అన్నారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ న్యాయవాదులందరూ తనకు మద్దతుగా నిలవాలని పొన్నం అశోక్ గౌడ్ ఆకాంక్షించారు. ఈ సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ప్రేమచందర్, కార్యదర్శి సిద్ధార్థ న్యాయవాదులు సురేష్ రెడ్డి, మహేశ్వర్, పాషా, సైదులు తదితర సీనియర్ జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు. సమావేశ అనంతరం కోర్టు ఆవరణలో న్యాయవాదులు అందరినీ కలుస్తూ తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# పైప్‌లైన్ పనులు వేగవంతం



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** పెద్ద అంబర్‌పేట్ మున్సిపాలిటీ 8వ వార్డులో గల చతురి దయాకర్ రెడ్డి కాలనీలో కొత్తగా డ్రైనేజ్, వాటర్ పైప్‌లైన్ పనులు పురోగతిలో కొనసాగుతున్నాయి. కాలనీ వాసుల సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత శాఖలు ప్రాధాన్యతనిస్తూ పనులను ప్రారంభించడం జరిగింది.ఈ పనులను ప్రత్యక్షంగా పరిశీలిస్తూ, పురోగతిని సమీక్షించిన మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ పండుగల రాజు పనుల నాణ్యత, వేగం పై అధికారులకు సూచనలు చేశారు. ప్రస్తుతం జరుగుతున్న పైప్‌లైన్ విస్తరణ, కనెక్షన్ పనులు పూర్తయ్యాక కాలనీ వాసులు ఎదుర్కొంటున్న నీటి సరఫరా సమస్యలు, డ్రైనేజ్ ఇబ్బందులు పూర్తిగా తగ్గనున్నట్లు అధికారులు తెలిపారు.అధికారుల సమాచారం ప్రకారం ఇప్పటికే పనుల మేజర్ భాగం పూర్తయ్యి, తుది దశలోకి ప్రవేశించింది. పనులు పూర్తవగానే కాలనీ వాసులకు సకాలంలో, అంతరాయం లేకుండా నీటి సరఫరా అందేలా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు.స్థానిక ప్రజలు కూడా ఈ పనులు వేగంగా జరుగుతున్నందుకు ఆనందం వ్యక్తం చేస్తూ, సమస్యలను త్వరగా పరిష్కరిస్తున్న మున్సిపల్ సంస్థకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జలమండలి, మున్సిపాలిటీ అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ప్రచార జోరు



- కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి పట్టం కట్టాలని ఓటర్లకు విజ్ఞప్తి
- ఉదయం సాయంత్రం వేళలో ముమ్మరంగా ప్రచారం



**ఇబ్రహీంపట్నం, విశాలభారతి:** రంగారెడ్డి జిల్లా యాచారం మండలంలోని నంది వనపర్తి గ్రామంలో సర్పంచ్ ఎన్నికల ప్రచార జోరు కొనసాగుతుంది. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తెల్గమల్ల రవి అభివృద్ధి, సంక్షేమం చేసే వారికి చూసి ఓటేయాలని ఓటర్లను అభ్యర్థిస్తున్నాడు. పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి రవి మాట్లాడుతూ.. గ్రామం అభివృద్ధి చెందాలంటే తనను గెలిపించాలని కోరారు. గ్రామంలో అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, సీసీ రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, యువతకు ప్లే గ్రౌండ్ వంటి అభివృద్ధి పనులు చేస్తానని చెప్పారు. గ్రామం లో ఎవరికి ఏ ఆపద వచ్చిన ఆదుకోవడానికి తాను ముందుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

# నాగోల్ ఎక్స్ రోడ్ వద్ద గుర్తు తెలియని మహిళ మృతి

- ఇన్స్పెక్టర్ మహ్మద్ మాక్బుల్ జానీ



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** నాగోల్ ఎక్స్ రోడ్ ఫ్లైఓవర్ క్రింద శుక్రవారం ఒక గుర్తు తెలియని మహిళ మృతిచెందిన ఘటన నాగోల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుందని ఇన్స్పెక్టర్ మహ్మద్ మాక్బుల్ జానీ తెలిపారు. ఇన్స్పెక్టర్ తెలిపిన ప్రకారం——శుక్రవారం తేది 12 న ఉదయం నాగోల్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఆదేశాల మేరకు కానిస్టేబుల్ ఎం.రాజా (PC 6029), జి. గణేష్ (PC 13189)మొబైల్ పేట్రోలింగ్ నిర్వహిస్తున్నారు. అదే రోజు మధ్యాహ్నం 1.40 గంటల సమయంలో 100 డయల్ ద్వారా నాగోల్ ఎక్స్ రోడ్ ఫ్లైఓవర్ క్రింద ఒక మహిళ మృతిచెందింది అనే సమాచారం అందడంతో, సిబ్బంది వెంటనే అక్కడికి చేరుకుని పరిశీలించారు.సుమారు 65-70 సంవత్సరాల వయస్సు గల ఆ గుర్తు తెలియని మహిళ గులాబీ రంగు నైటీలు ధరించి ఉన్నట్లు తెలిపారు. స్థానికంగా విచారణ జరిపినప్పుడు, ఆమె కొంతకాలంగా నాగోల్ ప్రాంతంలో భిక్షాటన చేస్తూ, ఫుట్‌పాత్‌పైనే నివసించే వ్యక్తిగా తెలిసిందని ఇన్స్పెక్టర్ తెలిపారు. అయితే ఆమె పేరు, చిరునామా వంటి వివరాలు ఎవరికి తెలియలేదు అని, ప్రారంభ విచారణలో ఆమె అనారోగ్యం లేదా సహజ కారణాల వల్ల మృతి చెందిన అవకాశం ఉన్నట్లు భావిస్తున్నట్లు మాక్బుల్ జానీ తెలిపారు. మృతదేహాన్ని పంచనామా నిర్వహించి పోస్టుమార్టం కోసం తరలించామని తెలిపారు.

# కోట ప్రభాకర్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్:** ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలోని అబ్దుల్లాపూర్మెట్ మండల పరిధిలో పిగ్లిపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సర్పంచ్‌గా కోట ప్రభాకర్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. గ్రామ అభివృద్ధి దిశగా కృషి చేస్తారన్న నమ్మకంతో గ్రామస్తులు ఆయనకు విశేష మద్దతు తెలిపారు .ఈ సందర్భంగా కొత్తగా ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన కోట ప్రభాకర్ రెడ్డి, గ్రామ పెద్దలు, స్థానిక కాంగ్రెస్ నాయకులు కలిసి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలిపారు.అదే విధంగా, మంచాల్ మండలం కొర్రవాని తండా గ్రామ సర్పంచ్‌గా అంబోత్ చంటి కూడా ఏకగ్రీవంగా ఎంపిక కావడంతో, ఇరువురు అభ్యర్థులను ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి అభినందించారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు వరుసగా ఏకగ్రీవం కావడం పార్టీకి శుభ సంకేతమని ఆయన పేర్కొన్నారు.గ్రామ ప్రజల అభ్యున్నతే తమ ప్రాధాన్యమని, నూతన సర్పంచ్‌లు ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే సూచించారు. పిగ్లిపూర్, కొర్రవాని తండా గ్రామాల సమగ్ర అభివృద్ధికి తాను ఎల్లప్పుడూ తోడ్పాటును అందిస్తానని హామీ ఇచ్చారు. గ్రామస్తులు తమ గ్రామాల్లో అభివృద్ధి అధ్యాయానికి ఇది నాంది అవుతుందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సుగ్లీపూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 1990 దశకం నాటి కథలో..

జయాపజయాలతో సంబంధం లేకుండా తెలుగులో భారీ అవకాశాలతో దూసుకుపోతున్నది మరాఠీ భామ భాగ్యశ్రీ బోర్సే. చూడముచ్చటైన అందం, చక్కటి అభినయంతో ఈ అమ్మడు యువతలో మంచి ఫాలోయింగ్‌ను సంపాదించుకుంది. ఇటీవలే ఈ సొగసరి 'ఆంధ్రకింగ్ తాలూకా' చిత్రంతో ప్రేక్షకుల్ని పలకరించింది.తాజా సమాచారం ప్రకారం భాగ్యశ్రీ బోర్సే తొలిసారి మహిళా ప్రధాన చిత్రంలో నటించనున్నట్లు తెలిసింది. 90దశకం మద్యపాన నిషేధం నాటి రోజుల్లో జరిగే కథ ఇదని, ఇందులో సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా పోరాడే ధీరోదాత్తురాలైన యువతిగా భాగ్యశ్రీ బోర్సే పాత్ర ఉంటుందని సమాచారం. స్వప్న సినిమాస్, వేణు ఊడుగుల సంయుక్తంగా ఈ చిత్రాన్ని తెరకెక్కించబోతున్నారని తెలిసింది. అయితే ఈ వార్తల్లో నిజమెంతుందో తెలియాలంటే చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సిందే.





# ఓటీటీలోకి దుల్కర్ సల్మాన్ కాంత..

దక్షిణాదిలో స్టార్ హీరోలు రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్ సంయుక్తంగా స్పిరిట్ మీడియా, వేఫారర్ ఫిల్మ్స్ బ్యానర్లపై నిర్మించిన పిరియాడిక్ డ్రామా కాంత ఓటీటీలోకి వచ్చేసింది.ఈ సినిమా స్ట్రీమింగ్ హక్కులు నెట్ ఫ్లిక్స్ సొంతం చేసుకోగా, నేటి నుంచి ఈ సినిమా పాన్ ఇండియా భాషల్లో స్ట్రీమింగ్ అవుతుంది. సో అప్పుడు థియేటర్స్‌లో మిస్ అయ్యినవారు ఇప్పుడు ఈ సినిమాని ఓటీటీలో చూడొచ్చు. తమిళ సినిమా దిగ్గజాలు ఎంకే త్యాగరాజ భాగవతార్, ఎంజీఆర్, ఎంఆర్ రాధాల జీవితాల్లో జరిగిన కొన్ని సంఘటనలను ఆధారంగా చేసుకొని రూపొందిన ఈ చిత్రంలో దుల్కర్, సముద్రఖని, భాగ్యశ్రీ భోర్సే, రానా దగ్గుబాటి, రవీంద్ర విజయ్ కీలక పాత్రల్లో నటించారు.

# బోల్డ్ & ఫన్.. ఇషా రెబ్బా 3 రోజెస్ సీజన్ 2

తెలుగు ఓటీటీ ప్లాట్‌ఫామ్ 'ఆహా'లో సూపర్ హిట్ అయిన '3 రోజెస్' వెబ్ సిరీస్ ఇప్పుడు రెండవ సీజన్‌తో ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమవుతోంది. ఈ సందర్భంగా సీజన్ 2 ట్రైలర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. మొదటి సీజన్‌లో ఇషా రెబ్బా, పాయల్ రాజ్‌పుత్, పూర్ణ ప్రధాన పాత్రల్లో నటించగా.. ఈ సీజన్ 2లో ఇషా రెబ్బాతో పాటు రాశీ సింగ్ మరియు కుషిత కల్లపు కొత్త 'రోజెస్'గా కనిపించనున్నారు. కమెడియన్ వైవా హర్షతో పాటు సత్య కూడా నవ్వులు పూయించడానికి రెడీగా ఉన్నారు. ఎస్.కె.ఎన్ నిర్మాణంలో, కిరణ్ కారవల్ల దర్శకత్వంలో రూపొందిన ఈ సిరీస్ డిసెంబర్ 13 నుంచి ఆహా ఓటీటీలో స్ట్రీమింగ్ కానుంది. ప్రస్తుతం వైరల్‌గా మారిన ఈ ట్రైలర్‌ను మీరు కూడా చూసేయండి. ఈ వెబ్ సిరీస్‌కు కిరణ్ కె కరవళ్ళ దర్శకత్వం వహిస్తుండగా.. ఎస్కేఎన్ నిర్మిస్తున్నాడు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.